
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మెదక్
శనివారం 6 జనవరి 2018



ముత్యాల జల్లు కురిసే!..

నర్సాపూర్‌లో ముందే సంక్రాంతి శోభ

ఉత్సాహంగా ఏబీఎన్–ఆంధ్రజ్యోతి ముత్యాల ముగ్గుల పోటీ

భారీగా పాల్గొన్న మహిళలు, యువతులు, విద్యార్థినులు

ప్రథమ విజేత తూప్రాన్‌కు చెందిన విజయలక్ష్మి 19లో

బహుమతులను ప్రదానం చేసిన జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, స్పాన్సర్‌గా వ్యవహరించిన మురళీధర్‌యాదవ్



ఆంధ్రజ్యోతి – ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీల్లో ముగ్గులు వేస్తున్న మహిళలు, విద్యార్థినులు

సంక్రాంతి కాంతులు ముందే వెదజల్లాయి. మగువల రంగవల్లులు ముత్యాల జల్లును మరిపించాయి. శుక్రవారం నర్సాపూర్‌లో ఆంధ్రజ్యోతి – ఏబీఎన్ నిర్వహించిన టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు... బేస్టు పార్టనర్ గోల్డ్ డ్రాప్, ప్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు సౌజన్యంతో ఐబీ అతిథిగృహం ప్రాంగణంలో పండుగ సందడి నెలకొన్నది. జిల్లా నలుమూలల నుంచి మహిళలు భారీగా తరలివచ్చారు. జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, స్పాన్సర్, టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు మురళిధర్‌యాదవ్ విజేతలకు బహుమతులను అందజేశారు. పోటీలను తిలకించేందుకు విద్యార్థులతో పాటు మహిళలు భారీగా వచ్చారు.



ముగ్గులను పరిశీలిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి



మొదటి బహుమతి ముగ్గుతో విజేత విజయ లక్ష్మి

అటల్ థింకరింగ్ ల్యాబ్‌కు
4 స్కూళ్ల ఎంపిక

- సిద్దిపేట జిల్లాలో మూడు, సంగారెడ్డి జిల్లాలో ఒక పాఠశాల ఎంపిక 2లో
- వాటిలో ఆధునాతన ల్యాబ్‌లు ఏర్పాటు

భక్తి

వైదిక కార్యక్రమాల్లో శంఖపూజ ప్రధానం

» గౌరీభట్ల శ్రీనివాసశర్మ



కొమురవెల్లి రూరల్: వైదిక కార్యక్రమంలో శంఖపూజ ప్రధానమైంది. నిత్య పూజతో పాటూ విశేష కార్యక్రమాల్లో శంఖపూజ తప్పక చేయవలసిన విధి. సంకల్పం, కలశపూజ అనంతరం ఈ పూజను నిర్వహిస్తారు. సముద్ర జీవుల రక్షణ కవచంగా ఉండే శంఖంను పూజలో వాడడం సంప్రదాయం. 24 కేశవ నామాలతో కలశంలోని నీటిని శంఖంలో పోయాలి. శంఖం మధ్యలో బ్రహ్మను, శంఖంలో సూర్యుడిని, పృష్ఠ భాగంలో ప్రజాపతిని, అగ్రభాగంలో గంగ, సరస్వతీ దేవతలను, ఆవాహన చేసి పూజించాలి. శంఖంలోని నీటిని చేతిలోకి తీసుకుని అన్ని పూజా ద్రవ్యాలపైన, దేవతామూర్తి పైన, పూజచేసే వారిపైన చల్లాలి. తిరిగి శంఖాన్ని కలశంలోని నీటితో నింపి దేవతాస్థలంలో పెట్టాలి. తద్వారా తర్వాతి పూజా కార్యక్రమాన్ని నిర్వహించే అర్హతను సాధించొచ్చు. అభిషేకానికి దక్షిణావృత శంఖాలు విశిష్టమైనవిగా భావిస్తారు. శంఖం పూరించడం వల్ల వచ్చే శబ్దం శంకరుడికి ప్రీతిపాత్రమైందని శాస్త్రోక్తం. ప్రాచీనకాలంలో యుద్ధం ప్రారంభ, అంతిమ సమయాలను గుర్తించడానికి సమర శంఖం పూరించేవారు. మహాభారతంలో కృష్ణుడు ఉపయోగించిన శంఖాన్ని పాంచజన్యంగా పిలుస్తారు.

కూల్‌గ్లాస్.. స్మార్ట్ లుక్



» చలువ కళ్లద్దాలకు రోజురోజుకూ పెరుగుతున్న క్రేజ్

» వివిధ మోడళ్లలో మార్కెట్‌లో లభ్యం

బెజ్జంకి, జనవరి 5: ఫ్యాషన్ ప్రపంచంలో చలువ కళ్లద్దాల క్రేజ్ రోజు రోజుకూ పెరుగుతున్నది. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత అభిరుచికి తగ్గట్లుగా మార్కెట్లో పలు రకాల కూలింగ్ గ్లాస్‌లు సందడి చేస్తున్నాయి. ఒకప్పుడు ప్రముఖులకు, సినీ తారలకే పరిమితమైన కళ్లద్దాలు నేడు సామాన్యులకు సైతం అందుబాటులోకి వచ్చాయి. దుమ్ము, దూలి సూర్య కిరణాల నుంచి కళ్లను కాపాడుకోవడానికి చాలా మంది కళ్లద్దాలను వాడుతున్నారు. యువత మాత్రం కొత్తదనం కోసం చలువ కళ్లద్దాలపై మక్కువ చూపిస్తున్నారు. ముకాకృతులకు సరిపోయే విధంగా వివిధ రకాల డిజైన్లు ప్రస్తుతం మార్కెట్లో లభ్యమవుతున్నాయి.

చలువ అద్దాలతో నేత్రాలు సురక్షితం

సూర్య కాంతి నుంచి వెలువడే ఎక్కువ కాంతిని అడ్డుకుని కంటికి రక్షణగా నిలుస్తాయి. కళ్ల జోళ్లను ఒకప్పుడు బీచుల్లో ఎక్కువగా ధరించేవారు. ప్రస్తుతం ఎక్కువ మంది ద్విచక్రవాహనాలను నడిపేటప్పుడు ఈ అద్దాలను వాడుతున్నారు. వీటి వల్ల కళ్లలో దుమ్ము, దూళీ పడకుండా రక్షించుకోవచ్చు.



మార్కెట్లలో విక్రయిస్తున్న వివిధ రకాల కళ్లద్దాలు

వివిధ మోడళ్లు

కొందరు పాత కాలపు లుక్ కోసం గుండ్రటి కళ్లద్దాలను ఎంచుకుంటున్నారు. రంగు రంగులతో ఉండేవి పేషియల్ ఫేస్‌ను బట్టి ఎంచుకోవాల్సి ఉంటుంది. మోడ్రన్‌గా ఉండాలంటే ప్లాస్టిక్‌తో చేసిన ఫ్రేమ్‌ను వినియోగిస్తారు.

టెంటెడ్, ప్రింటెడ్ గ్లాసులు

ఇందులో టెంటెడ్ అంటే సగం చలువ కళ్లద్దాలు. సగం మామూలు కళ్ల జోళ్లు ఉంటాయి. స్కిన్ టోన్‌ను బట్టి వీటిని ఎంచుకోవాలి. ఎప్పుడు బ్లాక్ గోల్డు మెటల్స్‌తో బోరు కొడితే ముదురు రంగులను ఎంచుకోవచ్చు. వీటిపై వివిధ జంతువుల ప్రింటెడ్ ఫ్రేమ్‌లు కూడా లభిస్తాయి. కాస్త ఫన్నీ లుక్ కోసం వీటిని ఎంచుకోవచ్చు.

మిర్రర్ గ్లాసెస్

మిర్రర్ గ్లాసులు ఎక్కువగా స్విమ్మింగ్, బీచుల్లో పెట్టుకుంటారు. ఇవి సూపర్ కూల్‌గా ఉంచడానికి సహకరిస్తాయి. సాదాసీదాగా కనిపించడానికి రెఫరర్‌శప్ ఫ్రేమ్‌లు స్త్రీ, పురుషులెవరైనా ఎంచుకోవచ్చు. పెద్ద పెద్ద ఫ్రేమ్‌లు, లెన్సులతో ప్రత్యేక లుక్ ఇచ్చి ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌గా మారిపోతాయి. ఇవి ఎదుటి వారిని ఇట్టే ఆకట్టుకుంటాయి.



అటల్ టింకరింగ్ ల్యాబ్‌కు నాలుగు హైస్కూళ్ల ఎంపిక

» దేశ వ్యాప్తంగా 1500 పాఠశాలల్లో ల్యాబ్స్ ఏర్పాటు

» ఐదేళ్ల పాటు నిర్వహణ వ్యయం కేంద్ర ప్రభుత్వానిదే

సిద్దిపేట, జనవరి 5: ఉమ్మడి మెదక్ జిల్లాలోని నాలుగు హైస్కూళ్లు అటల్ టింకరింగ్ ల్యాబ్‌కు ఎంపికయ్యాయి. తెలంగాణలో 29 పాఠశాలలు ఎంపికవగా, సిద్దిపేట జిల్లాలో మూడు, సంగారెడ్డి జిల్లాలో ఒక పాఠశాల ఎంపికైంది. సిద్దిపేటకు చెందిన ఇందిరానగర్ జడ్పీహెచ్‌ఎస్, సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడులోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్, గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్‌లోని సెయింట్ మేరీస్ హైస్కూల్, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని నారాయణ హైస్కూల్ ఎంపికయ్యాయి. అటల్ బిహారీ వాజ్‌పాయ్ జన్మదినం సందర్భంగా దేశ వ్యాప్తంగా 1500 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌ను అటల్ ఇన్నోవేషన్ మిషన్ నీతి ఆయోగ్, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేస్తారు. 500 మంది విద్యార్థులున్న ప్రాభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల ఆసక్తి, అనువైన వసతులు కలిగిన పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. దేవంలో పది లక్షల మంది విద్యార్థుల్లో నూతన ఆలోచనలు ప్రేరణ కలిగించడమే దీని ప్రధాన ఉద్దేశం, ఇందులో భాగంగా ఎంపికైన పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ వారు రూ. పది లక్షలతో అధునాతన సైన్స్ ల్యాబ్ ఏర్పరుస్తారు. 1,500 చదరపు అడుగుల ల్యాబ్ ఏర్పాటు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. ఐదేళ్ల పాటు దానికి సంబంధించిన నిర్వహణ వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది.



ఇరుకోడులోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్

సిద్దిపేట పట్టణంలోని ఇందిరనగర్ జడ్పీహెచ్‌ఎస్ ఇప్పటికే అన్ని రంగాల్లో ముందుంది. నాట్కో ఆధ్వర్యంలో ప్రత్యేక తరగతి గదులను ఏర్పాటు చేశారు. దీనికి తోడు అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడానికి పాఠశాల ఎంపికైంది. రూ. 10 లక్షలతో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఐదు సంవత్సరాలపాటు ల్యాబ్ మెయింటనెన్స్ కింద మరో రూ. పది లక్షలను మంజూరు చేస్తారు. ల్యాబ్‌ల్లో అత్యాధునిక పరికరాలు సాంకేతిక వికాసాన్ని పెంపొందించడానికి కావలసిన అన్ని వసతులు కల్పిస్తారు. అత్యాధునిక ఫర్నీచర్ విద్యార్థులకు కావలసిన వస్తువులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి చార్టులు పరికరాలు అందిస్తారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రామస్వామి మాట్లాడుతూ తమ పాఠశాల అటల్ అటల్ టింకరింగ్ ల్యాబ్‌కు ఎంపికవడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల కృషితో పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ ల్యాబ్ ఏర్పాటుతో విద్యార్థుల్లో మరిన్ని నైపుణ్యాలు పెంపొందించడానికి అవకాశముంటుందన్నారు. ఇరుకోడు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాధారాం నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పాఠశాలలో అనేక వసతులు కల్పించినట్లు తెలిపారు. గజ్వేల్ మండల పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల ఏటీఎల్‌కు ఎంపికవడంపై కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి, సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.



ప్రజ్ఞాపూర్‌లోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల







నేడు ఉప సభాపతి పుట్టినరోజు వేడుకలు

మెదక్ రూరల్, జనవరి 5: డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం ఉదయం 9 గంటలకు క్యాంప్ కార్యాలయంలో ఆమె కేక్‌కట్ చేస్తారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ఆమె ప్రారంభిస్తారు. 10 నుంచి 1 గంటల వరకు మెదక్ పట్టణంలోని పలు చోట్ల నాయకులు, వ్యాపారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కేక్ కట్ చేస్తారు. అనంతరం హవేళిఘణాపూర్‌లో నిర్వహిస్తున్న జన్మదిన సంబరాల్లో పాల్గొని అక్కడి నుంచి రామాయంపేటకు బయలుదేరి వెళ్లనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.








నేడు జిల్లా స్థాయి ఫుట్‌బాల్ ఎంపికలు

మెదక్ అర్బన్, జనవరి 5: ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలికలకు జిల్లా స్థాయి ఫుట్‌బాల్ ఎంపికలు శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు తెలిపారు. వయస్సు పరిమితి లేకుండా బాలికలు, మహిళలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చున్నారు. ఎంపికైన వారు ఈ నెల 9 నుంచి 11 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. పూర్తి వివరాలకు 9347344440, 9848662176 నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు గోపాల్‌గౌడ్, శ్రీనివాస్, శ్రీను, భాస్కర్, రూపేందర్ పాల్గొన్నారు.







ఆయుత ధర్మ దీక్షకు టీఎస్టీఎఫ్ మద్దతు

సంగారెడ్డి రూరల్, జనవరి 5: సీపీఎస్ రద్దు కోరుతూ ఈ నెల 7న గజ్వేల్‌లో నిర్వహించే ఆయుత ధర్మ దీక్షకు తెలంగాణ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (టిఎస్‌టిఎఫ్) సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.









నర్సాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బదిలీ



డీ.శ్రీనివాస్‌రెడ్డి,



కే.పరశురాం

తూప్రాన్, జనవరి 5: మెదక్ జిల్లాలో ఓ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బదిలీ కాగా, పదోన్నతి పొందిన మరో ఇద్దరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు పోస్టింగ్‌లు లభించాయి. ఈ మేరకు శుక్రవారం వెస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆదేశాలు జారీ చేశారు. తూప్రాన్ పట్టణ సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ ఇటీవల పదోన్నతి పొందిన కె.పరశురాంకు మెదక్ స్పెషల్ బ్రాంచీ ఇన్‌స్పెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. గతంలో చేగుంట, తూప్రాన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సిద్దిపేట నుంచి పదోన్నతిపై నర్సాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పోస్టింగ్ పొందారు. నర్సాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎన్.తిరుపతిరాజును సిద్దిపేట జిల్లాకు బదిలీ చేస్తూ పోలీసు కంట్రోల్ రూం(పీసీఆర్) సిద్దిపేటలో పోస్టింగ్ ఇచ్చారు.

ఆర్టీసీ కార్మికుల ధర్నా



డీఎం కార్యాలయ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

సంగారెడ్డి అర్బన్, జనవరి 5: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా మోటార్ వెహికల్ యాక్టును సవరించి రాజ్యసభలో బిల్లు ప్రవేశపెట్టినందుకు నిరసనగా శుక్రవారం ఆర్టీసీ కార్మికులు డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. టీఎంయూ రీజినల్ చైర్మన్ పీఎస్ నారాయణ మాట్లాడుతూ యాజమాన్యం మొండివైఖరి నశించాలని డిమాండ్ చేశారు. యాక్టు సవరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన జీతభత్యాల సవరణపై యాజమాన్యం స్పందించకపోతే దీర్ఘకాలిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నవాజ్, కార్యదర్శి క్రిష్ణారెడ్డి, అడ్వైజర్ అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్బాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

'టెట్' నిర్వహించాలని మంత్రులకు వినతి

సంగారెడ్డి అర్బన్, జనవరి 5: రాష్ట్రంలో టెట్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ శుక్రవారం నిరుద్యోగ ఐకాస ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.జగన్ హైదరాబాద్‌లో మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరికి వినతిపత్రాలు అందజేశారు. గత జూలై 23న నిర్వహించిన టెట్ పరీక్ష ఆరు నెలలు పూర్తయినందున ప్రభుత్వం ఫిబ్రవరిలో మళ్లీ టెట్ నిర్వహించాలని జగన్ కోరారు. ఉపాధ్యాయ శిక్షణ పొందిన నిరుద్యోగులు కొత్త రాష్ట్రంలో అందరి టెట్ అర్హత మార్కులు తగ్గించి టీఆర్‌టీకి అవకాశం కల్పించాలని కోరారు.

బాలకార్మికులను చేరదీసి బడిలో చేర్పించాలి

- బడీడు పిల్లలందరూ చదువుకోవాలి
- శనివారం నుంచి 31 వరకు 'ఆపరేషన్ స్మైల్–4'
- శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలి
- జాయింట్ కలెక్టర్ నగేశ్ సూచన

మెదక్ రూరల్, జనవరి 5: బాలకార్మికులను చేరదీసి, బడిలో చేర్పించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నగేశ్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో 'ఆపరేషన్ స్మైల్–4' అధికారులతో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పిపోయిన చిన్నారులను, వీధి బాలకార్మికులను చేరదీసి వారు చదువుకునేలా కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. పని మానేసి ప్రతిఒక్కరిని బడిలో చేర్పించేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా హోటళ్లు, దాబాలు, మెకానిక్ షాపుల్లో తనిఖీలు నిర్వహించి బాలకార్మికులు లేకుండా చూడాలని జేసీ ఆదేశించారు. జిల్లాలో ఏ ప్రాంతంలోనూ బాలకార్మిక వ్యవస్థ లేకుండా ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని జేసీ పేర్కొన్నారు. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన పిల్లలను కొందరు తల్లిదండ్రులు కుటుంబ పరిస్థితుల దృష్ట్యా పనుల్లో చేర్పిస్తున్నారని, ఆ పిల్లల భవిష్యత్తును బంగారు బాటగా మార్చేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా బాలకార్మికులను పనుల్లో చేర్పించుకోకుండా యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో నిర్వహించినట్టుగానే 'ఆపరేషన్ స్మైల్–4'ను విజయవంతం చేయాలని చెప్పారు. జిల్లాలోని ప్రధాన పట్టణాలతో పాటు వీధుల్లో తిరిగే పిల్లలపై కూడా శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ సమావేశానికి డీఆర్వో రాములు, డీడబ్ల్యూవో జ్యోతిపద్మ, బాలల సంక్షేమ సమితి సభ్యుడు కైలాస్, గిరిజన సంక్షేమాధికారి కోటాజీ, సాంఘిక సంక్షేమాధికారి శంకర్, డీఎంహెచ్‌వో వెంకటేశ్వరావు, బాలల సంరక్షణ అధికారి రామకృష్ణ, డీసీఆర్‌బీ ఎస్‌ఐ సత్యనారాయణ, ఐసీపీసీఎస్‌లు గోపాల్, విఠల్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ నగేశ్

'ఐడీఎస్ఎంటీ ఫేజ్–1'లో ఆక్రమణలు

- హద్దులను తొలగించి గుడిసెను వేసిన వైనం
- విషయం తెలుసుకొని అక్కడకు చేరుకున్న చైర్మన్, సిబ్బంది
- అక్రమంగా ఏర్పాటు చేసిన గుడిసెలు, హద్దులను తొలగించిన మున్సిపల్ సిబ్బంది





ఫేజ్–1లో ఆక్రమణలకు దిగిన వ్యక్తితో మాట్లాడుతున్న చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, అక్రమంగా ఏర్పాటు చేసిన గుడిసెను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 5: మున్సిపల్ ఐడీఎస్ఎంటీ పరిధిలో కొంతమంది ఆక్రమణలకు పాల్పడ్డారు. కొన్నేళ్ల క్రితం మున్సిపల్ ఆధ్వర్యంలో ఐడీఎస్ఎంటీ ఫేజ్–1ను ఏర్పాటు చేసి, ప్లాట్లుగా చేసి విక్రయించారు. అందులో కొంత భాగంలో ఇప్పటికే భవన నిర్మాణాలు వెలిశాయి.

అయితే అప్పట్లో బల్దియాకు స్థలం విక్రయించిన వ్యక్తులు తమకు డబ్బులు అందలేదంటూ అదే స్థలంలో ఆక్రమణలకు దిగారు. మున్సిపల్ ఏర్పాటు చేసిన ప్లాట్ల హద్దులను తొలగించి కంచె వేసే దిశగా ప్రయత్నాలు చేశారు. దీంతో ఫేజ్–1లో ప్లాట్లు కొనుగోలు చేసినవారు ఈ ఆక్రమణలను చూసి శుక్రవారం చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన చైర్మన్ ఆ వార్డు కౌన్సిలర్, వైస్ చైర్మన్ రాగి అశోక్‌తో కలిసి ఫేజ్–1కు వెళ్లారు. మున్సిపల్ లేఅవుట్ ప్లాట్లలో గుడిసె వేయడం, హద్దురాళ్లు తొలగించడంపై అక్కడున్న వారిపై మండిపడ్డారు. అక్కడ వెలసిన గుడిసెను, అక్రమ హద్దురాళ్లను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో తొలగింపజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 357, 358, 359 సర్వే నెంబర్లలో గతంలోనే ఐడీఎస్ఎంటీ ఫేజ్–1 లేఅవుట్ చేసి, ప్రజలకు విక్రయించామన్నారు. అదే సమయంలో పైసర్వే నెంబర్ల యజమానులకు మున్సిపల్ డబ్బు చెల్లించి, కొనుగోలు చేసినట్లు ఆయన వివరించారు. అదే స్థలం కోసం తిరిగి అవగాహన లేక హద్దురాళ్లను తొలగించారని, ఈ విషయంపై వారిని హెచ్చరించడం జరిగిందన్నారు. అంతేకాకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన హద్దురాళ్లను పూర్తిగా తొలగించామని పేర్కొన్నారు.

వెంటనే ఫేజ్–1లో ప్లాట్లను కొనుగోలు చేసి ఉన్న ఖాళీ స్థలాలను మ్యూటేషన్ చేయించుకునేలా నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ప్రసాద్‌రావును చైర్మన్ ఆదేశించారు. ఖాళీ స్థలాల యజమానులను పిలిపించి ఎవరి స్థలాల హద్దులు వారు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ దేవరాజుకు సూచించారు. మరోసారి ఫేజ్–1లో ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే పోలీసులకు ఫిర్యాదులు చేయాలని చెప్పారు. చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ వెంట వైస్ చైర్మన్ రాగి అశోక్, నాయకులు సాదిక్, లక్ష్మీనారాయణ గౌడ్, మున్సిపల్ సిబ్బంది బట్టి రమేశ్, శ్రీనివాస్, ప్లాట్ల యజమానులు ఉన్నారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్'లో ర్యాంక్‌ను సాధిద్దాం

- తడి, పొడి చెత్తను వేరు చేయండి
- మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్
- ఇంటింటికీ చెత్త బుట్టల పంపిణీ

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 5: పట్టణ ప్రజలు తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా శుక్రవారం కౌన్సిలర్లతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించి, మున్సిపాలిటీకి మంచిపేరు తీసుకురావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమానికి ప్రజలందరూ కృషి చేయాలని తెలిపారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం, బహిరంగ మల విసర్జన మానుకోవడం.. ఇలా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం ద్వారా సేంద్రియ ఎరువుతో లాభాలున్నాయని ఆయన చెప్పారు. అంతకుముందు వైస్ చైర్మన్ రాగి అశోక్ 2వ వార్డులో ప్రజలకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. 24వ వార్డులో కౌన్సిలర్ రాధాబాయి, 20వ వార్డులో చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, 21వ వార్డులో కౌన్సిలర్ ఆరేళ్ల గాయత్రి, 9వ వార్డులో మేడి మధుసూదన్ రావు, 3వ వార్డులో కౌన్సిలర్ జెల్ల గాయత్రి సుధాకర్, 6వ వార్డులో కౌన్సిలర్ అరుణార్తి వెంకటరమణ తదితరులు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కమిషనర్ ప్రసాద్‌రావు, నాయకులు గడ్డమీది కృష్ణాగౌడ్, పెరిక కిషన్ తదితరులు పాల్గొన్నారు.





స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా 10వ వార్డులో, 2వ వార్డులో ఇంటింటికీ చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, వైస్ చైర్మన్ అశోక్

ఆంధ్రజ్యోతి – ఏబీఎన్ ఆధ్వర్యంలో

నేడు మెదక్‌లో ముగ్గుల పోటీ

- సిద్ధార్థ్ మోడల్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహణ
- హాజరుకానున్న జేసీ నగేశ్, డీఈవో విజయకుమారి

మెదక్, జనవరి 4: ఆంధ్రజ్యోతి – ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు... టేస్ట్ పార్ట్‌నర్ గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగ్‌సెల్, హెల్త్ పార్ట్‌నర్ అమృతబిందు ఆధ్వర్యంలో శనివారం మెదక్‌లో నిర్వహించనున్నారు. పట్టణంలోని సిద్ధార్థ్ మోడల్ స్కూల్ వెంకట్రావ్‌నగర్ బ్రాంచ్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ ముగ్గుల పోటీ



సిద్ధార్థ్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ చౌదరి ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు ప్రారంభమవుతుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ నగేశ్, డీఈవో విజయకుమారితో పాటు పలువురు హాజరు కానున్నారు. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేయడానికి తమ వెంట రంగులు తెచ్చుకుని పోటీలో పాల్గొనవచ్చు. ఇందులో మొదటి బహుమతి రూ.5 వేలు, రెండో బహుమతికి రూ.3వేలు, మూడో బహుమతి రూ.2వేలు చొప్పున అందజేస్తారు.

పోటీలో పాటించాల్సిన నిబంధనలు

- మహిళలు మాత్రమే పాల్గొనాలి.
- ముగ్గు, రంగులు, పువ్వులు తదితర సామగ్రిని ఎవరికి వారే తెచ్చుకోవాలి.
- చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
- ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు అనేవి చెప్పగలగాలి.
- ముగ్గు ఐడియా, డిజైన్‌కు 5మార్కులు, ముగ్గు అందానికి 15మార్కులు మొత్తం 20 మార్కులు ఉంటాయి.
- ముగ్గు చేతితోనే వేయాలి. గొట్టాలు, బద్దలు ఉపయోగిస్తే వచ్చిన మార్కుల్లో నుంచి 3 మార్కులు తొలగిస్తారు.
- ముగ్గులో గొబ్బెమ్మలు, బతుకమ్మలను అమర్చవచ్చు. అవి తప్ప ఇతరత్ర వస్తువులను ఎక్కువగా అమర్చకూడదు.
- ఇళ్ల నుంచి కలశాలు, అందమైన ఇతర వస్తువులు అమర్చి వాటి చుట్టూ తూతూమంత్రంగా ముగ్గు వేయకూడదు. అలా చేసినవారికి 3 మార్కులు తొలగిస్తారు.
- ఇక్కడి విజేతల ముగ్గులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యే అవకాశముంటుంది.



ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహిస్తున్న టీఎంయూ కార్మికులు

మోటార్ వాహన చట్టం సవరించొద్దు

- డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా

మెదక్, జనవరి5: మోటార్ వాహన చట్టం సవరణ బిల్లు 2017ను ఆమోదించి, ఆర్టీసీ సంస్థల విచ్ఛిన్నానికి కేంద్రం ప్రయత్నిస్తోందని తెలంగాణ మజ్దూర్ యూనియన్ నేతలు దుయ్యబట్టారు. శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామంలో మెదక్ డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి ఎంఆర్‌కే రావు మాట్లాడుతూ మోటార్ వాహన చట్ట సవరణ బిల్లుతో ఆర్టీసీ ప్రైవేటు కాంట్రాక్టర్ల గుప్పిట్లోకి తెచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆర్టీసీ హక్కులను కాలరాసే ప్రయత్నాన్ని కేంద్రం మానుకోవాలని వారు హెచ్చరించారు. బిల్లు సవరించొద్దంటూ డిమాండ్ చేశారు. అనంతరం జోనల్ సహకార్యదర్శి సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శాకయ్య, జోనల్ ప్రచార కార్యదర్శి సంగమేశ్వర్, డివిజనల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు బోస్, ఉపాధ్యక్షులు బీఏన్‌రెడ్డి, డిపో కార్యదర్శి మొగులయ్య, డిపో అధ్యక్షుడు అశ్వాక్, నాయకులు నర్సింలు, రఘుకుమార్, దాసు, అజాజ్, శ్రీనివాస్, రహమాన్, మల్లయ్య, సమీర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆరిపోతున్న 'స్కోర్' కార్మికుల బతుకులు

- 30 ఏళ్లుగా పనిచేస్తున్నా పర్మినెంట్ జాడే లేదు
- టీఎస్ఎస్ పీడీసీఎల్‌లో విలీనమైనా మారని బతుకులు
- చస్తున్నా పట్టించుకోరా ?
- 87 రోజులుగా దీక్ష చేస్తున్నా స్పందించని సర్కారు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, జనవరి 5 : ఉద్యోగ భద్రత కరువైన ఒకప్పటి 'స్కోర్' ఉద్యోగులు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. టీఎస్ఎస్ పీడీసీఎల్‌లో విలీనమైనా కార్మికులు బతుకులు మారలేదు. 1982లో అప్పటి అందోల్, మెదక్ నియోజకవర్గాల్లోని ఏడు మండలాలను కలిపి జోగిపేట కేంద్రంగా సంజయ్ కో ఆపరేటివ్ రూరల్ ఎలక్ట్రిసిటీ లిమిటెడ్(స్కోర్) పేరిట సహకార సంస్థను ఏర్పాటు చేశారు. ఇందులో పని చేసేందుకు అర్హతను బట్టి కొందరిని అప్పటి యాజమాన్యం కన్సాలిడేట్ వేతనంపై నియమించింది. అయితే, 2005లో నష్టాల్లో ఉన్న సొసైటీని అప్పటి ప్రభుత్వం సీపీడీసీఎల్‌లో విలీనం చేసింది. విలీనమయ్యే నాటికి 77 మంది స్కోర్ ఉద్యోగులు పర్మినెంట్ కాలేదు. వీరితో అర్హతను బట్టి పని చేయించుకునే ఒప్పందంతో ఖాళీల్లో నియమించారు. అప్పటి నుంచి ట్రాన్స్‌కో ఉద్యోగులు, కార్మికులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా వీరు అతి తక్కువ వేతనంతో ద్వితీయ శ్రేణి ఉద్యోగులుగా నెట్టుకొస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఒక్క స్కోర్ కార్మికుడికి, ట్రాన్స్‌కోలో పనిచేసే ముగ్గురు ఉద్యోగులు చేయాల్సిన పనిని అప్పజెప్పు అజమాయిషీ చెలాయిస్తున్నారు. దీంతో పని



భారం పెరిగి శారీరకంగా, మానసికంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ట్రాన్స్‌కో ఇస్తున్న జీతం ఖర్చులకు కూడా సరిపోక పోవడంతో 'స్కోర్' ఉద్యోగులు అప్పులపాలవుతున్నారు. దీనికి తోడు ఆరోగ్య, ఉద్యోగ భద్రత కూడా లేదు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగినా యాజమాన్యం పట్టించుకోక పోవడంతో మానసిక క్షోభకు గురవుతున్న స్కోర్ కార్మికులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు.

ఇన్‌చార్జి ఏఈ అయినా రోజువారీ కూలే

స్కోర్ ఉద్యోగుల్లో ముగ్గురు ఇన్‌చార్జి ఏ.ఈ.లుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయినా రోజు కూలీ మాత్రమే చెల్లిస్తున్నారు. వచ్చే జీతానికి రెట్టింపు ఖర్చవుతుండటంతో 'స్కోర్ ఏ.ఈ.'లు కష్టాల నుంచి బయట పడలేకపోతున్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచిన సీఎం కేసీఆర్ స్కోర్ ఉద్యోగులను మాత్రం పట్టించుకోలేదు. 30 ఏళ్ల నుంచి చేస్తున్నా వీళ్లకిచ్చే జీతం రూ.10 వేలే. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం రూ.23 వేలు ఇస్తున్నారు. 77 మంది స్కోర్ ఉద్యోగుల్లో ఆత్మహత్యలు, అనారోగ్యంతో 20 మంది చనిపోయారు. మిగిలిన 57 మందిని పర్మినెంట్ చేయాలని 2009లో సీఎండీ ప్రభుత్వానికి లేఖ రాసినా, కోర్టు ఆదేశించినా ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదు. 10 మంది స్కోర్ కార్మికుల వయసు 58 ఏళ్లు దాటిందంటూ రిటైర్మెంట్ ఇచ్చేస్తున్నారు. రెగ్యులర్ చేయకుండానే రిటైర్మెంట్ ఎలా ఇస్తారని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. తమను పర్మినెంట్ చేయాలంటూ కార్మికులు జోగిపేటలో 87 రోజులుగా దీక్ష చేస్తున్నా పట్టించుకున్న నాథుడే లేడు. ఇప్పటికైనా యాజమాన్యం, ప్రభుత్వం తమ కష్టాలు తీర్చాలని కార్మికులు వేడుకుంటున్నారు.

కోర్టు తీర్పు ఇచ్చినా అంతే సంగతి

ప్రస్తుత టీఎస్ఎస్ పీడీసీఎల్ కంపెనీలో స్కోర్ ద్వారా నియమితులైన 77 మంది ఉద్యోగస్తుల్లో ప్రస్తుతం 57 మంది మాత్రమే మిగిలారు. 77 మందిలో పలువురు యాజమాన్య నిర్లక్ష్యానికి గురై ఆత్మహత్యలు చేసుకోగా, మరి కొందరు అనారోగ్యంతో మృతిచెందారు. ఇలా ఇప్పటివరకు 20 మంది చనిపోగా మిగిలింది 57 మంది మాత్రమే ఉన్నారు. వీరిని పర్మినెంట్ చేయాలని సాక్షాత్తు 2009లో అప్పటి సీఎండీ ప్రభుత్వానికి లేఖ ఇచ్చినా యాజమాన్యం పట్టించుకోలేదు. 2005లో సొసైటీ విలీనమైనపుడు వారిని తీసుకోవడానికి యాజమాన్యం అంగీకరించకపోతే హైకోర్టు తీర్పుతో జీవో నంబర్ 426 ద్వారా ఉద్యోగులుగా గుర్తించారు. 2002లో కొందరు ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించగా వారిని పర్మినెంట్ చేయాలని ధర్మాసనం తీర్పు ఇచ్చింది. అందుకనుగుణంగా ఇంధన శాఖ కార్యదర్శి ఉత్తర్వులు ఇచ్చినా యాజమాన్యం యాజమాన్యంలో మాత్రం కదలిక లేకుండా పోయింది.

మరికొన్ని రోజులు సొసైటీ ఉంటే

1982లో సంజయ్ గ్రామీణ విద్యుద్దీకర సంస్థ పేరిట ఏర్పడ్డ ఈ సొసైటీలో పని చేసేందుకు 88 మంది ఉద్యోగులను క్యాజువల్ పద్ధతిన నియమించారు. వారి అర్హతల ఆధారంగా దశలవారీగా మెంబర్స్ కౌన్సిల్ మీటింగ్ ద్వార రెగ్యులర్ చేశారు. వీరిని సీపీడీసీఎల్‌లో విలీనం చేసేటప్పుడు సూపర్ న్యూమరీ పోస్టుల్లో (ఈ ఉద్యోగుల రిటైర్మెంట్ తర్వాత ఆటోమేటిక్‌గా ఆ పోస్టులు రద్దయ్యే విధంగా) నియమించారు. వీరికి ప్రస్తుత ఉద్యోగుల లాగే జీతభత్యాలు చెల్లిస్తున్నారు. అయితే సొసైటీ మరికొన్ని రోజులు కొనసాగి ఉంటే ప్రస్తుత క్యాజుల్ ఉద్యోగులు కూడా రెగ్యులర్ అయ్యేవారు.

స్కోర్ కార్మికుల్లో కొందరికి 58 సంవత్సరాలు దాటిందని రిటైర్మెంట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడైనా రెగ్యులర్ చేయకుండా రిటైర్మెంట్ ఎలా చేయిస్తారన్నది జవాబు దొరకని ప్రశ్న. సొసైటీ విలీనమైనప్పుడు సిద్దిపేటకు బదిలీ చేయించుకున్న కార్మికుడికి ఇలానే రిటైర్మెంట్ ఇచ్చేశారు. ఇలా దాదాపు 10 మంది వరకు 58 ఏళ్లు దాటినట్టు తెలుస్తున్నది. వీరిని కూడా త్వరలో ఉద్యోగ విరమణ చేయించేలా అధికారులు నిర్ణయించినట్టు సమాచారం. కార్మిక చట్టం ప్రకారం 240 రోజులు నిరాటంకంగా పనిచేస్తే వీరిని పర్మనెంట్ చేసే అవకాశం ఉంది. అందులో భాగంగానే వీరిని 2005లోనే కన్సాలిడేటెడ్ ఉత్తర్వులు ఇచ్చి అప్పటి యాజమాన్యం ఉద్యోగులుగా గుర్తించింది. మరి కొంత కాలం సంస్థ కొనసాగి ఉంటే వీరంతా పర్మినెంట్ అయ్యే వారు. కానీ అదే సమయంలో సంస్థ విలీనం కావడంతో వీరి జీవన స్థితిగతులు మారిపోయాయి. చిత్రం ఏమిటంటే 30 ఏళ్లుగా నేరుగా సంస్థ నుంచి జీతాలు తీసుకుంటున్న వీరిని ఉద్యోగులుగా ప్రస్తుత యాజమాన్యం గుర్తించకుండా అతితక్కువ జీతాలు ఇచ్చి వెట్టి చేయించుకుంటున్నదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లక్ష్మణ్‌కుమార్



బార్ అసోసియేషన్ కొత్త కార్యవర్గం

మెదక్, జనవరి 5: మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా యువ న్యాయవాది లక్ష్మణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ప్రధాన కార్యదర్శిగా బాలయ్య, ఉపాధ్యక్షుడిగా శేక్ ఫజల్ అహ్మద్, సంయుక్త కార్యదర్శిగా సిద్ధిరాములు, కోశాధికారి ఆకుల శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శి దుర్గారెడ్డి, లైబ్రేరియన్‌గా సిద్ధయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా నదీమున్నీసాబేగం, నరేందర్‌రావు, ఏ. సిద్ధిరాములు, సాయిబాబగౌడ్, రాజారాం వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ప్రత్యేక జిల్లాగా ఏర్పడినందున జిల్లా కేంద్రానికి రావాల్సిన న్యాయ స్థానాల కోసం కృషి చేస్తామన్నారు. అనంతరం వారిని న్యాయవాది పవన్ శ్రీకార్ పూలమాలలు వేసి అభినందించారు.

క్రీడలతో మానసికోల్లాసం

- జహీరాబాద్ డీఎస్పీ రవి
- అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం

జహీరాబాద్, జనవరి 5: క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని జహీరాబాద్ డీఎస్పీ నల్లమల రవి అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో నిర్వహిస్తున్న అంతర్‌రాష్ట్ర డే అండ్ నైట్ ఫుట్‌బాల్ టోర్నీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ఆసక్తిగా పాల్గొనాలన్నారు. పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో మూడు రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి. హైదరాబాద్, గుల్బర్గా టీంల మధ్య తొలి మ్యాచ్‌ను ప్రారంభించారు. ముంబాయి, జాల్నా, పర్భనీ, నాందేడ్, కర్ణాటకలోని ఉద్గీర్, బీదర్, గుల్బర్గా జట్లతో పాటు రాష్ట్రంలో హైదరాబాద్, సంగారెడ్డి, జహీరాబాద్ ప్రాంతాలకు చెందిన 16 జట్లు మూడు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో పాల్గొంటాయని నిర్వాహకుడు ఇమ్రాన్ తెలిపారు. ఈ పోటీలకు ఏజాజ్, ఎండీ బాబన్, ఎండీ అక్బర్‌లు కోచ్‌లుగా వ్యవహరించనున్నారన్నారు.



టోర్నీని ప్రారంభిస్తున్న డీఎస్పీ రవి

గొల్ల కుర్మల ఆర్థికాభివృద్ధికి కృషి

- **ఉమ్మడి జిల్లా సహకార సంఘం చైర్మన్ బాపుమల్‌శెట్టి**

పెద్దశంకరంపేట, జనవరి 5: గొల్ల కుర్మల ఆర్థిక అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఉమ్మడి మెదక్ జిల్లా సహకార సంఘం చైర్మన్ బాపుమల్‌శెట్టి అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గొల్ల కుర్మలకు టీఆర్ఎస్ ప్రభుత్వం 19,500 గొర్రెల యూనిట్లను పంపిణీ చేసిందన్నారు. గొల్లకుర్మలకు 48 వేల రూపాయలతో ఉపాధి హామీ పథకం ద్వారా షెడ్లను ఉచితంగా నిర్మిస్తుందన్నారు. అర్హులైన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ప్రభుత్వాలు గొల్లకుర్మలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే వారని, ప్రస్తుత టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రకాల ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ముందుకు నడిపిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గొర్రెలకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే 1962 నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే పశువైద్య అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని చికిత్సలు అందజేస్తారన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని నిరూపిస్తుందన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో గొల్ల కుర్మ సంఘాలకు 40 కమ్యూనిటీ భవనాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీతా పారిశ్రామిక సంస్థ మాజీ చైర్మన్ విగ్రాం రామాగౌడ్, జిల్లా కుర్మ సంఘం ఉపాధ్యక్షుడు గంగారం, జిల్లా బాధ్యులు శేఖర్, యదేశ్వర్, కుమార్, మొగులయ్య, బాలయ్య, నాగయ్య, మల్లికార్జున్, శేఖర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా సహకార సంఘం చైర్మన్ బాపుమల్‌శెట్టి

ఖాజాపూర్‌లో పోలీసుల పల్లెనిద్ర

చిన్నశంకరంపేట, జనవరి 5: ఖాజాపూర్ గ్రామంలో పోలీసులు పల్లె నిద్ర నిర్వహించారు. గ్రామ యువకులు గస్తీలు తిరిగి నేరాలు అరికట్టడంలో సహకరించడం అభినందనీయమని ఏఎస్ఐ పోచన్న అన్నారు. గ్రామ యువకులే కాకుండా ప్రతి ఒక్కరూ పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్వామి, యాదగిరితో పాటు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి, శిక్షణ

రామాయంపేట, జనవరి 5: దీన్ దయాల్ ఉపాధ్యాయ ఎంప్లాయిమెంట్ మార్కెటింగ్ మిషన్ ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు పలు అంశాల్లో ఉచిత శిక్షణతో పాటు ఉపాధి కల్పించనున్నట్లు ప్రాజెక్టు ప్రతినిధి శ్రీహరి తెలిపారు. ఇంగ్లీష్, వర్క్ రీడ్‌నెస్, కంప్యూటర్ కోర్సులు ఈ నెల 8న మెదక్‌లో ప్రారంభం కానున్నాయన్నారు. పదోతరగతి పాసై, ఇంటర్ డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన వారు ఇందుకు అర్హులు. 19 నుంచి 26 సంవత్సరంలోపు యువతీ, యువకులు ఇందుకోసం దరఖాస్తులు చేసుకునే వీలుంది. శిక్షణ కాలం 90 రోజులు ఉంటుందని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వెంటనే దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కోరారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ



విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తున్న సేవా సంఘ్ ప్రతినిధులు

మెదక్ రూరల్, జనవరి 5: తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో శుక్రవారం మెదక్ మండలం చిట్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దబాయితండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీబీఈఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పీర్‌సింగ్ బానోత్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల కోసం తమవంతు చేయూతను అందించాలనే ఉద్దేశంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రతాప్‌సింగ్ రాథోడ్, బీమ్లా నాయక్, మణిరాం, శివరాం, లాల్‌పతీ, ఉపాధ్యాయులు కిషన్, సురేందర్ పాల్గొన్నారు.

మొక్కజొన్నను పరిశీలించిన వ్యవసాయాధికారులు



పొలం నుంచి నాణ్యత లేని విత్తనాలను సేకరిస్తున్న వ్యవసాయఅధికారి శ్రీలత

నిజాంపేట, జనవరి 5: శుక్రవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన 'మొలకెత్తని మొక్కజొన్న.. రైతు ఆందోళన' అనే కథనానికి స్పందించిన వ్యవసాయాధికారులు పంటను పరిశీలించారు. నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో నాసిరకం విత్తనాల వల్ల మొలకెత్తని మొక్కజొన్న పంటను శుక్రవారం వ్యవసాయాధికారులు పరిశీలించి, విత్తనాల నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి శ్రీలత మాట్లాడుతూ మొక్కజొన్న విత్తనాలను పరిశీలించామని, ఈ విత్తనాల నమూనాలను డిప్యూటీ వ్యవసాయ అధికారికి పంపించడం జరుగుతుందని తెలిపారు. విత్తనాలు పరీక్షించిన తర్వాత నకిలీ విత్తనాలని తేలితే సంబంధిత దుకాణదారుడిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

'కులం పేరుతో దూషించిన వారిని కఠినంగా శిక్షించాలి'



మాట్లాడుతున్న కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం

పెద్దశంకరంపేట, జనవరి 5: సీఐటీయూ జిల్లా కార్యదర్శి సంగమేశ్వర్‌ను కులం పేరుతో దూషించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం అన్నారు. శుక్రవారం ఆయన పెద్దశంకరంపేటలో విలేకరులతో మాట్లాడారు. కమలాపూర్ గ్రామానికి చెందిన చిమ్మసాయిలు, బాలయ్య, కాశయ్యలు , సంగమేశ్వర్‌ను కులం పేరుతో దూషించడంతో పాటు, దాడి చేయడం దారుణమన్నారు. పెద్దశంకరంపేట మండలంలో కార్మికుల, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నాయకులు సంగమేశ్వర్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కమలాపూర్ గ్రామంలో దళితులను సాంఘీక బహిష్కరణ చేసినప్పుడు దళితులకు అండగా నిలబడినందుకు, కుట్ర పూరితంగా దాడి చేశారన్నారు. ఈ దాడిని కేవీపీఎస్, ఎంఆర్పీఎస్, ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ , దళిత సంఘాల నాయకులు ఖండించడంతో పాటు దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల అధ్యక్షులు, నాయకులు తుకారం, చిరంజీవి, అరుణ్, రోమాల సాయిలు, విజయ్‌కుమార్, జానయ్య, శ్రీకాంత్, సురేశ్, నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీ అధ్యక్షుడి ఇంటి ఎదుట ఎమ్మార్పీఎస్ ఆందోళన



ఆందోళన నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

- **పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టించాలని డిమాండ్**

మెదక్ రూరల్, జనవరి 5: పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్దత కల్పించాలని కోరుతూ శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు చోళ రాంచరణ్ ఇంటి వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఏళ్లుగా పోరాటం చేస్తున్నా పాలకుల్లో స్పందన రావడం లేదన్నారు. వర్గీకరణ లేకపోవడం వల్ల దళితులకు అన్ని విధాలుగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పార్టీలు వర్గీకరణకు అనుకూలం అని చెబుతున్నా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నందున జిల్లాల అధ్యక్షులు పార్టీ అధిష్ఠానం పై ఒత్తిళ్లు తీసుకురావాలని కోరారు. సీఎం ఆధ్వర్యంలో అఖిలపక్షం నేతలు ఢిల్లీ వెళ్లి ఈ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో జాతీయ నాయకుడు మాసాయిపేట యాదగిరి, పొలిట్ బ్యూరో సభ్యుడు మురళి, యువసేన అధ్యక్షుడు బాల్‌రాజ్, నాయకులు మధు, ప్రభాకర్, భిక్షపతి, గజ్జెల రాములు, యాదగిరి, కృష్ణ, మహేశ్, సైదులు పాల్గొన్నారు.

'వీఆర్ఏలపై దాడులు అరికట్టాలి'

రేగోడు, జనవరి 5: వీఆర్ఏలపై దాడులు అరికట్టాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం రేగోడు తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కామారెడ్డి జిల్లా కారేగాంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు వెళ్లిన గ్రామ రెవెనూ సహాయకుడిని దారుణంగా చంపారన్నారు. ఈ దాడికి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు.వీఆర్ఏల సంఘం బాధ్యులు ఏసయ్య, పోచయ్య, అమృత్, రవి, గ్రామ కార్యదర్శుల సంఘం జిల్లా బాధ్యులు రాములు, వీఆర్వోలు జహీరొద్దిన్, సంగయ్య, బాగయ్య ఉన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

పాపన్నపేట, జనవరి 5. ఉచిత గాలికుంటువ్యాధి టీకాల కార్యక్రమం పాపన్నపేట మండలంలో విజయవంతంగా కొనసాగుతుందని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ అశోక్‌కుమార్ వెల్లడించారు. శుక్రవారం మండల పరిధిలోని పాపన్నపేట, మల్లంపేట, రామతీర్థం గ్రామాల్లో చేపట్టిన గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.

సిబ్బంది పనితీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన పలు గ్రామాల్లో ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలను పర్యవేక్షించారు. అనంతరం గేదెలు, గొర్రెలకు వైద్యపరీక్షలు నిర్వహించి టీకాలు వేసారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట పశువైద్యాధికారి నాగార్జున పాటిల్, సిబ్బంది గోపాల్, ప్రభాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గిరిజనతండాకు తారు రోడ్డు : ఎమ్మెల్యే

అల్లాదుర్గం/ టేక్మాల్, జనవరి 5 : ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి పర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అందోల్ ఎమ్మెల్యే పి.బాబుమోహన్ అన్నారు. శుక్రవారం మండలంలోని చందర్ గిరిజన తండా,దండువాణి కుంట గిరిజన తండా,శాబాద్ గిరిజన తండా,నల్ల కుంట గిరిజన తండాలో రూ.1.19 కోట్ల వ్యయంతో చేపట్టిన రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎల్పుగొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల కోసం పల్లె పల్లెకు రహదారుల సౌకర్యం కల్పించటమే కాకుండా ప్రధానంగా గిరిజన తండాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి గిరిజన తండాకు తారు రోడ్లను నిర్మిస్తామన్నారు. నియోజక వర్గంలోని పుల్కల్ మండలంలోని గిరిజన తండాలో బీటీ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టామన్నారు. టేక్మాల్ మండలంలోని నాలుగు గిరిజన తండాలలో టీఎస్పీ గ్రాంట్ ద్వారా 1.19 కోట్ల


అచ్చన్నపల్లి చందర్ గిరిజన తండాలో రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రూపాయల నిధులతో ఈ పనులు చేపట్టడానికి నిధులు మంజూరు కాగా, మండలంలో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం కోసం మరో మూడు కోట్ల రూపాయల నిధుల మంజూరు కోసం ప్రతి పాదనలు ప్రభుత్వానికి పంపామని త్వరలో ఈ నిధులు సైతం మంజూరు కాగలవని ఆయన స్పష్టం చేశారు.

ప్రభుత్వాసుపత్రుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రైవేటు ఆసుపత్రిలకు దీటుగా ప్రభుత్వాసుపత్రులలో మెరుగైన వైద్యంతో పాటు సరైన వసతుల కల్పిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మండలంలోని ఎల్పుగొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలలో అన్ని రోగాలకు చికిత్సలు అందిస్తున్నారని, ప్రభుత్వాసుపత్రులలో ప్రసూతి చేసుకున్న వారికి కేసీఆర్ కిట్టుతో పాటు 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈఈ టి.జగదీశ్వర్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యూసీఫ్,ఎంపీడీవో విష్ణువర్దన్, తహసీల్దార్ ప్రదీప్, ఆయా గ్రామాల సర్పంచ్లు పుష్పమ్మ, శ్రీనివాస్రెడ్డి, పౌలు, మొగులుగౌడ్, వరలక్ష్మీ, యాదయ్య, నాయకులు వీరప్ప. సిద్దయ్య, శ్రీధరాచారి, విష్ణువర్ధన్, రాజయ్య, శ్రీశైలం, శ్రీనివాస్, కిష్టయ్య, సర్వన్,జనార్ధన్‌రెడ్డి, మాణిక్యం,సుధాకర్, నారాయణ పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

మెదక్ రూరల్, జనవరి5: స్కీం వర్కర్ల దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేశం పిలుపునిచ్చారు. కేవల్ కిషన్ భవన్‌లో జిల్లా స్థాయి స్కీం వర్కర్‌ల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, సర్వశిక్షా అభియాన్, రోజ్‌గార్ సేవకులు, ఐకేపీ, వీఓఏ తదితర పథకాల్లో జిల్లాలో పది వేల మంది పని చేస్తున్నారన్నారు. అత్యధికులు అట్టడుగు వర్గాలకు చెందిన మహిళలు సమాజ సేవలో అంకిత భావంతో పని చేస్తున్నారని, ప్రభుత్వ స్కీంలను ప్రజల దగ్గరకు పట్టుదలగా తీసుకోవడంతో కృషి చేస్తున్నారన్నారు. కానీ వీరికి శ్రమకు దగ్గ ఫలితం దక్కడంలేదన్నారు. కనీస వేతనాలకు నోచుకోవడంలేదన్నారు. స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న దేశ వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి, నర్సమ్మ, ఆశా వర్కర్‌ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాధవి, దేవమ్మ, వసంత, అంగన్‌వాడీ జబేదా, భాగ్య శిరీష, ప్రమీల, రాణి, బుచ్చమ్మ, దుర్గమ్మల పాల్గొన్నారు.

సమగ్ర అభివృద్ధి కోసం టీ–మాస్ పోరాటం

• టీ–మాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు మల్లేశం

మెదక్ రూరల్, జనవరి 5: ప్రజా సమస్యల పరిష్కారం కోసం టీ–మాస్ పోరాటం చేస్తుందని స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎ.మల్లేశం పేర్కొన్నారు. మెదక్ పట్టణంలోని గాంధీనగర్‌లో టీ– మాస్ ఆధ్వర్యంలో బస్తీ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేస్తామన్న ప్రభుత్వం ఆ ప్రక్రియను ప్రారంభించలేదన్నారు. కాలనీల్లో రోడ్లు, మురికి కాలువలు, తాగునీటి సమస్యలు పరిష్కరించాలన్నారు. బస్తీల్లో నెలకొన్న సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16న తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ మాస్ నాయకులు బస్వరాజ్, నీలంబాబు, దుర్గయ్య, మల్లేశం, సిద్దిరాములు, గాంధీనగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

రైతులను పట్టించుకోని ప్రభుత్వం

టీజేఏసీ జిల్లా చైర్మన్ యాదగిరి

చిన్నశంకరంపేట, జనవరి 5: రైతులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని టీజేఏసీ జిల్లా చైర్మన్ సడిమెల యాదగిరి అన్నారు. శుక్రవారం కొర్విపల్లి గ్రామంలో టీజేఏసీ రైతు అధ్యయన యాత్ర జరిగింది. ఈ సందర్భంగా పంట బీమా, ప్రభుత్వం అందించే బీమా పథకాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ప్రభుత్వం అందించే పథకాలు వారి దరికి చేరడంలేదని, కనీసం ఎంత వరకు పథకాలు సద్వినియోగమౌతున్నాయో అధ్యయనం చేయడంలేదన్నారు. రాష్ట్రంలో 43శాతం ఉన్న రైతన్నలపై ప్రభుత్వం చిన్న చూపు తగదన్నారు. ఎకరానికి రూ.4 వేలు పంట పెట్టుబడి ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేలు అందించాలన్న రైతుల ఆశయాలను తప్పకుండా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పంట బీమా సైతం మొక్కుబడిగానే కొనసాగుతుందని, యూనిట్స్ ప్రాతిపాదికన కాకుండా వ్యక్తిగత బీమా చేసినట్లయితే రైతులకు పంటనష్ట పరిహారం జరుగుతుందని సూచించారు.

ఏకాలంలో ఏపంట వేసుకోవాలన్న సూచనలు ఇవ్వడంతో పాటు వందశాతం సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు ఇచ్చినట్లయితే రైతులకు గిట్టుబాటు అవుతుందన్నారు. పండించిన పంటకు సైతం రైతు నిర్ణయించిన గిట్టుబాటు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ నాయకులు డీలర్ నర్సింలు, శ్రీమాన్‌రెడ్డి, దూడ యాదేశ్వర్, రాజు, భిక్షపతి పాల్గొన్నారు.

'గర్భిణులకు ఆరోగ్యలక్ష్మి పథకం వరం'

పెద్దశంకరంపేట, జనవరి 5: గర్భిణులకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఆరోగ్య లక్ష్మి పథకం వరం లాంటిదని సీఐడీఎస్ సూపర్‌వైజర్ శ్రీశైలం అన్నారు. శుక్రవారం పేట పీహెచ్‌సీ ఆవరణలో గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులలో సకాలంలో చికిత్సలు చేయించుకోవాలన్నారు. ప్రతి సోమ,శుక్రవారాలు పేట పీహెచ్‌సీకి వచ్చే గర్భిణులు ఆరోగ్య లక్ష్మి ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. మండల వైద్యాధికారి శంకర్ చింతల, ఎంపీహెచ్‌వో విజయ్‌భాస్కర్, అంగన్‌వాడీ టీచర్, సుక్కమ్మ, సిబ్బంది, ఇందిర, భూదేవి, భూమయ్య, రాంమోహన్ పాల్గొన్నారు.

గ్రామంలో సదుపాయాలు కల్పిస్తాం: సర్పంచ్ కవిత

హవేళీఘణపూర్, జనవరి 5: గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని సర్దన సర్పంచ్ కవిత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సర్దన గ్రామంలో పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సభ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరుస్తామని, వీధి దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి నర్సింలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'మనిషికి కనిపిస్తున్న దేవతా రూపమే గోమాత'

మెదక్ రూరల్, జనవరి 5: మనిషికి కనిపిస్తున్న దేవతా రూపమే గోమాతా అని వాసవీ క్లబ్ అధ్యక్షుడు కాముని రాధాకృష్ణ పేర్కొన్నారు. సంకర చతుర్ధిని పురస్కరించుకొని శుక్రవారం పేరూర్ శివారులోని సరస్వతీ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గోశాలలో గోవులకు దాణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోమాతను దైవంగా భావించి పూజ చేయాలన్నారు. ప్రపంచంలో ఏ జంతవులుకు లేని గొప్ప గుణం గోవులకు ఉందని పేర్కొన్నారు.

ఆరోగ్యపరంగా గోవులను పెంచడం శ్రేష్ఠకరమని వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ కార్యదర్శి బొందుగుల లక్ష్మీనారాయణ, సకిలం శ్రీనివాస్, నాగభూషణం, వనతా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాముని రుక్మిణి, స్వరూపరాణి, వసంత లక్ష్మిలతో పాటు పలువురు పాల్గొన్నారు.


గోశాలలో వాసవీ, వనితా క్లబ్ సభ్యులు

విద్యార్థిని ఆత్మహత్యా యత్నం

హవేళీఘణపూర్, జనవరి 5: ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని శమ్నాపూర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెంది న రెడ్డిపల్లి యాదమ్మ సిద్దయ్య దంపతుల కూతురు గీతా ఇంటర్ చదువుతోంది. శుక్రవారం తల్లి మందలించిందని ఇంట్లో ఎవ రూ లేని సమయంలో ఎలుకల మందు తాగింది. గమనించిన చుట్టుపక్కల వారు తల్లిదండ్రులకు సమాచారం అందించి మెదక్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ధర్మదీక్షకు హైకోర్టు అనుమతి

మెదక్ అర్బన్, జనవరి 5: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల7న గజ్వేల్‌లో తలపెట్టిన ఆయుత ధర్మదీక్షకు హైకోర్టు శుక్రవారం సాయంత్రం అనుమతిచ్చినట్లు తపస్ జిల్లా అధ్యక్షుడు దత్తాత్రేయ కులకర్ణి తెలిపారు. గురువారం పర్మిషన్‌ను రద్దు చేస్తూ గజ్వేల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీనిపై హైకోర్టులో రీ పిటిషన్ దాఖలు చేయగా ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు సృష్టించవద్దని ఆదేశించింది.

కొత్త గాంధీ విగ్రహం ప్రతిష్ఠించాలి

రామాయంపేట, జనవరి 5: పురాతన గాంధీ విగ్రహాన్ని మార్చి దాని స్థానంలో కొత్తది ప్రతిష్ఠించాలని కాంగ్రెస్ నేతలు విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక సర్పంచ్ పాతూరి ప్రభావతికి విజ్ఞప్తి చేయడం జరిగింది. 50 ఏళ్ల కిందట పట్టణ నడిబొడ్డున గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే అది ప్రస్తుతం పగుళ్లు చూపి పురాతనమైనదిగా మారింది. ప్రస్తుతం పట్టణంలోని గాంధీ ఏరియాలో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నారు. కొత్త విగ్రహ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు హైమద్, ఆర్. పోచయ్య, శివ, గౌస్‌లు వినతి పత్రం సమర్పించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

హవేళీఘణపూర్, జనవరి 5: టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఎంఈవో నీలకంఠం శుక్రవారం ఎంఈవో కార్యాలయంలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు గణేష్, ఏశయ్య, సీతల్‌సింగ్, పరంకుశం, ధన్‌రాజ్, మల్లేషం, సుధాకర్, శేకర్ పాల్గొన్నారు.

నర్సాపూర్

◆ నర్సాపూర్ ◆ శివంపేట ◆ కౌడిపల్లి ◆ కొల్చారం ◆ చిలప్‌చెడ్

దుమ్మా ఉపాధ్యాయులపై విచారణ

కౌడిపల్లి, జనవరి 5: వంతులవారిగా విధులు నిర్వహిస్తూ పాఠశాలకు దుమ్మాలు కొడుతున్న ఉపాధ్యాయుల పని తీరుపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. శుక్రవారం కౌడిపల్లి మండల విద్యాధికారి చంద్రశేఖర్, సలావతపూర్ పీర్ల తండా ప్రాథమిక పాఠశాలలో ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆ పాఠశాలలో ఇష్టారీతిగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు అజయ్‌కుమార్, విజేతల పని తీరును గురించి సూక్ష్మస్థాయిలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంటన్నరపాటు విచారణ చేపట్టారు.

ఇరువురు వంతులవారిగా విధులు నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధికారికి వివరించారు. ఉపాధ్యాయులు విధులను బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని వారు వెల్లడించారు. ఆ పాఠశాల తరగతిలోనే పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు సెల్ ఫోన్‌లో ఇతరులతో ఎప్పుడూ మాట్లాడుతుంటాడని పలువురు అధికారి దృష్టికి తీసుకుపోయారు.

అందరి అభిప్రాయాలు సేకరించిన విద్యాధికారి చంద్రశేఖర్ ఇద్దరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకునేందుకు జిల్లా విద్యాధికారికి విచారణ చేసిన నివేదికలు పంపుతున్నట్లు తెలిపారు. ఈ విచారణలో సర్పంచ్ జె.మంజులరామాగౌడ్, ఎంపీటీసీ, ఎస్ఎంసీ ఛైర్మన్ తదితరులు ఉన్నారు.



సలావత్‌పూర్ పీర్ల తండా పాఠశాలలో విచారణ చేస్తున్న ఎంఈవో చంద్రశేఖర్

విద్యాధికారి తీరుపై అసంతృప్తి

బాధ్యతారాహితంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై విద్యాధికారి నామమాత్రంగా విచారణ చేశారని ప్రజాప్రతినిధులు విమర్శించారు. సలావతపూర్ సర్పంచ్ మంజులరామాగౌడ్, ఎంపీటీసీ తులసీ, ఎస్ఎంసీ ఛైర్మన్ సికిందర్, గ్రామ పెద్దలు జె.అశోక్‌గౌడ్, మాన్‌సింగ్, జగన్, గేమ్యా, తదితరులు కౌడిపల్లి మండల విద్యాధికారి చంద్రశేఖర్ అవలంబించిన వైఖరిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పీర్ల తండాలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్ నాలుగు రోజులుగా వాడకపోవడంపై ఎంతో పోకు సమాచారం ఉన్నా, చర్యలు చేపట్టకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. గెజిటెడ్ అవుతున్న ఉపాధ్యాయులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ఆరోపణలు వచ్చిన పీర్ల తండా పాఠశాలను సకాలంలో తనిఖీ చేయకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరించి, మధ్యాహ్నం వరకు విచారణకు రాకపోవడం చూస్తే విద్యాధికారి చంద్రశేఖర్ వైఖరి అర్థం చేసుకోవచ్చునని వారు ధ్వజమెత్తారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులకు నిష్పక్షపాతంగా విచారణ చేసి దుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

'నేటి మొక్కలే రేపటి మహావృక్షాలు

చిలప్‌చెడ్, జనవరి 5: నేడు నాటిన మొక్కలే రేపటి తరానికి మహావృక్షాలని, వీటిని రక్షిస్తేనే జీవన మనుగడ సాగుతుందని ఉమ్మడి మండల ఎంపీపీ అధ్యక్షురాలు చిలుముల పద్మానర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చిలప్చెడ్లో గ్రీన్ ఫ్రైడే కార్యక్రమంలో ఆమె పాల్గొని పంచాయతీ భవనం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృక్షాలు ఉంటేనే మానవాళి మనుగడ సాధ్యమని, నాటిన మొక్కను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షిస్తే మన రాష్ట్రం హరిత తెలంగాణగా మారుతుందని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహ్మద్ సాదత్, ఏపీవో శ్యాంకుమార్, సర్పంచ్ లక్ష్మి, టీఆర్ఎస్ నాయకులు నర్సింహ్మారెడ్డి, దర్మారెడ్డి, నారాగౌడ్, ఆర్ఐ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ సీఐ బదిలీ

నర్సాపూర్, జనవరి 5: నర్సాపూర్ సీఐగా పని చేస్తున్న తిరుపతిరాజ్ బదిలీ అయ్యారు. గత రెండేళ్లుగా నర్సాపూర్‌లో సీఐగా పని చేస్తున్న తిరుపతి రాజ్ శుక్రవారం సాయంత్రం సిద్దిపేట జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ఈ మధ్యనే పదోన్నతి పొందిన శ్రీనివాస్‌రెడ్డి సీఐగా బదిలీపై ఇక్కడకు రానున్నట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది.

చిలప్‌చెడ్ ముదిరాజ్ యువసేన అధ్యక్షుడి ఎన్నిక

చిలప్‌చెడ్, జనవరి 5: మండల కేంద్రమైన చిలప్ చెడ్ గ్రామ ముదిరాజ్ యువసేన అధ్యక్షుడిగా ఇటికెల రమేశ్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దశరథ తెలిపారు. శుక్రవారం మండల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ముదిరాజ్ యువసేన అధ్యక్షుడిగా ఇటికాల రమేశ్, ఉపాధ్యక్షుడిగా రవి, సుమన్, రమేశ్, ప్రధాన కార్యదర్శిగా యాదగిరి, కార్యదర్శులుగా కృష్ణ, సుభాష్, కోశాధికారిగా భిక్షపతి, కార్యవర్గ సభ్యులుగా జోగయ్య, దశరథ, యాదగిరి, రాజు, శ్రీనివాస్, గోపాల్, మహేందర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

అయుత ధర్మదీక్షకు తరలిరావాలి

కౌడిపల్లి, జనవరి 5: ఈ నెల 7న గజ్వేల్‌లో తలపెట్టిన అయుత ధర్మదీక్షకు వందలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని టీఎన్ఎస్పీఎస్ఏయూ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం కౌడిపల్లి తహసీల్దార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

'ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వినియోగించాలి'



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రాగౌడ్

శివ్వంపేట, జనవరి 5: ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరుగుదొడ్లు వినియోగించుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రాగౌడ్ అన్నారు.

శుక్రవారం మండలం పరిధిలోని గోమారం గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రీన్ డే పురస్కరించుకొని గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలకు నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవడమే కాకుండా వాటిని వినియోగించుకోవాలని అన్నారు. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, గ్రామస్థులు ఉన్నారు.

'విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి'

శివ్వంపేట, జనవరి 5: విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని టీవీఎస్‌యూఈఈయూ జిల్లా అధ్యక్షుడు స్వామి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహేందర్‌రెడ్డి అన్నారు.

శుక్రవారం శివ్వంపేట మండలం పాంబండ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, 12శాతం వీడీఏను కూడా ప్రభుత్వం రద్దు చేసిందని, కార్మికులకు వచ్చే జీతం నుంచి పీఎఫ్, ఈఎస్ఐ ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. వెంటనే పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని, వీడీఏ అమలు చేయాలని, ఎన్నో సంవత్సరాల నుంచి చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారని, వారిని పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నర్సింలు, రాజు, నాగరాజు, రఘు వీరారెడ్డి, బాల్‌రాజ్, సంతోష్, యాదగిరి తదితరులు ఉన్నారు.

టీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



శివ్వంపేటలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనంతయ్య

శివ్వంపేట, జనవరి 5: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనంతయ్య అన్నారు. శుక్రవారం శివ్వంపేట ఎంఈవో కార్యాలయం వద్ద టీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనంతయ్య, మండల అధ్యక్షుడు గంగాల రమేశ్‌ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పండిత్, పీఈటీల ప్రమోషన్లను వెంటనే చేపట్టాలని, వేసవిలో బదిలీలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యాయులు గిరిబాబు, ప్రకాశ్, రవికుమార్, జయశ్రీ, శ్రీదేవి, మోహన రూప, జగదీశ్వర్, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, వెంకటరెడ్డి, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

పురుగుమందు వాసనకు అస్వస్థత.. చికిత్స పొందుతూ మృతి

నర్సాపూర్‌రూరల్, జనవరి 5: నర్సాపూర్ మండలం రుస్తుంపేట్ గ్రామానికి చెందిన ఓ మహిళ పురుగుల మందుతో అస్వస్థకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిందని పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం రుస్తుంపేట్ గ్రామానికి చెందిన సందుల మమత(19) గ్రామ శివారులో ఉన్న వారి సొంత పొలంలో పురుగుల మందు పిచికారి చేసింది. అయితే మరుసటి రోజు మమత పొలంలో కలుపుతీసేందుకు వెళ్లింది. పురుగుల మందు వాసనకు తీవ్ర అస్వస్థకు గురైందని, వెంటనే ఆమె భర్త భిక్షపతి నర్సాపూర్లోని ఆసుపత్రికి తీసుకు రాగా ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వారు తెలిపారు. ఈ మేరకు మృతురాలు తండ్రి వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శిథిలావస్థలో పాఠశాల భవనాలు

- పట్టించుకోని అధికారులు
- గదులు లేక విద్యార్థుల ఇబ్బందులు

తూప్రాన్ రూరల్, జనవరి 5: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగినట్లు తరగతి గదులు లేక తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లోని పలు పాఠశాలల్లో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పలు పాఠశాలల్లో భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొత్త భవనాలను నిర్మించడంలోనే కాదు పాత భవనాలను కూల్చివేయడంలో కూడా అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు. ఉమ్మడి మండలంలో పదహారు పాఠశాలల్లో 37 తరగతి గదులు శిథిలావస్థల్లో ఉన్నాయని విద్యాధికారి ఉన్నతాధికారులకు విద్యాసంవత్సరం ప్రారంభంలోనే నివేదించారు. అయితే కూల్చివేతలకు కూడా అనుమతులు రావడం లేదు. రోజులు గడుస్తున్నకొద్దీ భవనాల పరిస్థితి గోడలు బీటలువారి, పైకప్పు పెచ్చులు, నేలపై టైల్స్ ఊడిపోయి ప్రమాదకరంగా మారాయి. ఆ భవనాల్లోనే తరగతులు కొనసాగుతున్నాయి. అధికారుల నివేదిక ప్రకారం ఘనపూర్ ప్రాథమిక పాఠశాల పాత భవనంలో 4, హైస్కూలులో 6, తూప్రాన్ బాలుర హైస్కూలులో 6, బాలికల హైస్కూలులో 4, బ్రాహ్మణపల్లి హైస్కూలులో 5 గదులు శిథిలావస్థలో ఉన్నాయి. జీడిపల్లి, లింగారెడ్డిపేట, పాలాట, వెంకటాపూర్, రంగాయపల్లి పాఠశాలల్లో ఒక్కో గది, నాగులపల్లి, అల్లాపూర్, కాళ్లకల్ మనోహరబాద్, నర్సంపల్లి పాఠశాలల్లో రెండేసి, పడాలపల్లి, ఇస్లాంపూర్, కూచారం పాఠశాలల్లో మూడేసి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇందులో ఘనపూర్ హైస్కూలు, కాళ్లకల్, గుండ్రెడ్డిపల్లిలో పాత భవనాలను కూల్చివేశారు. మిగతా పాఠశాలల్లో అలాగే ఉన్నాయి. ప్రమాదకరంగా ఉన్న గదులను కూల్చివేసి అదే స్థలంలో నూతన భవనాలను నిర్మిస్తే విద్యార్థులకు గదుల కోరత తీరే ఆవకాశముంది. యేడాది క్రితం రాజీవ్ విద్యామిషన్ ఇంజనీరింగు అధికారులు గదుల కొరత ఉన్న పాఠశాలల వివరాలను సేకరించి, పాఠశాల స్థలాలను కొలతలు తీసుకున్నారు. అయినా ఇంతవరకు ఎక్కడా నూతన భవనాల మంజూరు జాడలేదు. తూప్రాన్ బాలుర హైస్కూల్లో పాత భవనాలను కూల్చి కొత్త మోడల్ భవనం నిర్మించాల్సింది పోయి అధికారులు విడతల వారీగా ఒక్కో గదిని మంజూరు చేస్తున్నారు. దీంతో భవనాలు ఎగుడు దిగుడుగా ఉండి రూపు మారుతున్నాయి.



ఇస్లాంపూర్‌లో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం

ఇంకా గౌడిగూడెం, డిల్లాయి, ధర్మరాజుపల్లి తదితదరు పాఠశాలలు ఎత్తేయడంతో నూతన భవనాలు నిరుపయోగంగా ఉంటున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శిథిల భవనాలను కూల్చివేసి వాటి స్థానంలో నూతన భవనాలను నిర్మించి విద్యార్థులకు గదుల కొరతను తీర్చాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సర్వసభ్య సమావేశంలో సమస్యల వెల్లువ

చేగుంట, జనవరి 5: రేషన్ కార్డుల్లో ఇంటి యజమానుల పేరు తొలగించడంతో బియ్యం రావడంలేదంటూ గొల్లపల్లి ఎంపీటీసీ పద్మ, మండలపరిషత్ ఉపాధ్యక్షుడు మల్లేష్‌గౌడ్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని మండలపరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ అల్లిరమ అధ్యక్షత నిర్వహించారు. ఇంటి యజమానులు చనిపోగా వారి పేర్లమీద ఉన్న రేషన్ కార్డులను తొలగించడంతో ఇతర కుటుంబ సభ్యులకు బియ్యం రావడం లేదని సభలో సభ్యులు ప్రశ్నించారు. స్పందించిన తహసీల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ మీసేవలో దరఖాస్తు చేసుకుంటే అర్హతను బట్టి పైఅధికారులకు సమాచారం అందజేస్తామన్నారు. దీపం పథకం పంపిణీలో చేగుంట మండలంలోనే ఆలస్యమవుతోందని, అన్ని మండలాల్లో పంపిణీ చేశారని మండలపరిషత్ ఉపాధ్యక్షుడు మల్లేష్ గౌడ్ సభ దృష్టికి తీసుకొచ్చారు. దీపం పథకంలో గ్యాస్ లేని వారికి సరఫరా చేయడం కోసం ప్రతిపాధనలు పూర్తయ్యాయని, త్వరలోనే ఎమ్మెల్యే పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. మండలానికి డబల్‌బెడ్రూంల నిర్మాణం కోసం రూ.25కోట్లు మంజూరుకాగా చేగుంట, బికొండాపూర్‌లలోనే నిర్మాణాలు చేపట్టినట్లు పంచాయతీరాజ్ ఏఈ సుదర్శన్ రావు తెలిపారు. మిగతా గ్రామాల్లో స్థలాలను తహసీల్దార్‌లు చూపినట్లయితే నిర్మాణాలను ప్రారంభిస్తామన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇబ్రహీంపూర్ ట్యాంకులోకి నీళ్లు రావడం లేదని సర్పంచ్ నాగభూషణం సభదృష్టికి తీసుకొచ్చారు. మండలంలోని పాత ట్యాంకులు 69, కొత్తగా నిర్మించిన 39 ట్యాంకులు మొత్తం 108ట్యాంకుల్లో గోదావరి నీరు నింపుతున్నామని, సంక్రాంతి నాటికల్లా మిషన్ భగీరథ నీటిని ఇంటింటికీ అందజేయనున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్ వెల్లడించారు. ట్రాన్స్‌ఫార్మర్ల కోసం సంవత్సరం క్రితం డీడీలు కడితే ఇప్పటి వరకు కనెక్షన్ ఇవ్వలేదని మల్లేష్‌గౌడ్ విద్యుత్ అధికారులను నిలదీశారు. దీన్‌దయాల్ స్కీం కింద ఏయే పనులు చేస్తున్నారో వివరించాలని రాంపూర్‌సర్పంచ్ తానీషా పేర్కొంటూ మండల సమావేశానికి ఏఈ రావాలే తప్ప కిందిస్థాయి అధికారులు ఎందుకు అని పేర్కొన్నారు. చెట్లతిమ్మాయిపల్లిలో మరుగుదొడ్లు నిర్మించుకున్నప్పటికీ బిల్లులు రావడంలేదని సర్పంచ్ హోళియానాయక్ ప్రశ్నించగా మెదక్ జిల్లాను ఓడీఎఫ్‌గా ప్రకటించడంతో మరుగుదొడ్ల నిర్మాణ బిల్లులు రావడంలేదని ఎంపీడీవో అనిల్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ అల్లిరమ, జడ్పీటీసీ శోభారాణి, ఎంపీడీవో అనిల్‌కుమార్, చేగుంట, నార్సింగి తహసీల్దార్లు విజయలక్ష్మి, కృష్ణవేణి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

'వీఆర్‌ఏను చంపిన వారిని శిక్షించాలి'

వెల్దుర్తి, జనవరి 5: కామారెడ్డి జిల్లాలో ఇసుక రవాణాను అడ్డుకున్న వీఆర్‌ఏను చంపిన ఇసుక అక్రమార్కులను కఠినంగా శిక్షించాలని వీఆర్‌ఏల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు పోచయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వెల్దుర్తి తహసీల్దార్‌కు వీఆర్‌ఏలతో కలిసి వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కంభాపూర్ గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మార్థాండ్ గ్రామానికి చెందిన వీఆర్‌ఏ సాయిలు సమాచారం అందింది. దీంతో సాయిలు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను అడ్డుకోగా ఇసుక అక్రమ వ్యాపారులు సాయిలుపై ట్రాక్టర్ ఎక్కించి చంపేశారన్నారు. వీఆర్‌ఏను చంపిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అతడి కుటుంబానికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని, ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు బాలయ్య, సంఘం సభ్యులు నర్సింలు, బాలు, భిక్షపతి, అశోక్, శ్రీను, సావిత్రి, కిష్టయ్య, నర్సమ్మ, అంజమ్మ, రామకిష్టయ్యలు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న వీఆర్‌ఏలు

'ఈ కాలుష్య కంపెనీ మాకొద్దు'

మనోహరాబాద్ (తూప్రాన్), జనవరి 5: "ఈ కాలుష్య కారక కంపెనీతో బతకలేకపోతున్నాం. పొద్దున.. రాత్రి నల్లటి పొగతో చంపేస్తున్నారు. ఈ కంపెనీ మన ఊర్లో వద్దు. ప్రగతి భవన్‌కు వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్దాం" అని మనోహరాబాద్ మండలం రంగాయపల్లి గ్రామసభలో గ్రామస్థులలు తీర్మానం చేశారు. వివరాల్లోకి వెళితే.. మనోహరాబాద్ మండలం రంగాయపల్లిలో సర్పంచ్ ఎల్లమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సభలో ప్రధానంగా పక్కనే ఉన్న ఓ ప్రైవేటు స్టీల్ కంపెనీయే సమస్యగా చెప్పుకొచ్చారు. కంపెనీ కాలుష్యం పెరిగిపోయిందని, ఉదయం, రాత్రి నల్లటి పొగ వదులుతున్నట్లు పేర్కొన్నారు. కంపెనీ కారణంగా వాయు, నీటి కాలుష్యం పెరిగిపోయిందని, ఈ కంపెనీ తమ ఊర్లో వద్దని గ్రామసభలో తీర్మానం చేశారు.ఈ సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రగతిభవన్‌కు వెళ్లాలని తీర్మానంలో పేర్కొన్నారు. ఇందులో ఎంపీటీసీ మెట్టు బాలకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రంగాయపల్లిలో గ్రామసభ దృశ్యం

విద్యుత్ సరఫరా బంద్

తూప్రాన్, జనవరి5: మనోహరాబాద్ 132 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఈనెల 7న విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తూప్రాన్ విద్యుత్‌శాఖ ఏడీఈ వీరారెడ్డి తెలిపారు. మనోహరాబాద్ 132 సబ్‌స్టేషన్ పరిధిలోని మనోహరాబాద్, తూప్రాన్, శివ్వంపేట మండలాలు, నాచారంలోని 33కేవీ సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ సరఫరాను 7నఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయత్రం 4గంటల వరకు నిలిపివేస్తున్నట్లు వీరారెడ్డి పేర్కొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

చేగుంట, జనవరి 5: పీఆర్టీయూ 2018 సంవత్సర వార్షిక క్యాలెండర్‌ను శుక్రవారం మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రం వద్ద ఆవిష్కరించారు. పీఆర్టీయూ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అల్లిరమ, మండల విద్యాధికారి యాదగిరి, ఎంపీడీవో అనిల్‌కుమార్, తహసీల్దార్లు విజయలక్ష్మి, కృష్ణవేణి, పీఆర్టీయూ అధ్యక్షుడు వెంకటరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిరంజన్‌శర్మ, సూర్యప్రకాశ్‌గౌడ్, సుమతి, కె.రాములు, శంకర్, పోచం, ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

వరి నారు శుద్ధిపై అవగాహన

నార్సింగి(చేగుంట), జనవరి 5: యాసంగి పంట కాలానికి వరినారు శుద్ధిపూ రైతులకు శుక్రవారం వ్యవసాయాధికారి యాదగిరి అవగాహన కల్పించారు. మండలంలోని వళ్లూరు గ్రామంలో పరంపరాగత్ కృషి వికాస్ యోజనలో భాగంగా సేంద్రీయ వ్యవసాయంలో వరినారును ఎలాం శుద్ధి చేయాలో వివరించారు. వరినారు శుద్ధి చేయకపోవడం వల్ల అగ్గితెగులు, దోమకాటు వచ్చే అవకాశం ఉన్నందున వరి నారును సూడోమోనాస్ అనే ద్రావణంలో 20 నిమిషాల పాటు ఉంచి నాటు వేసుకోవాలని సూచించారు. వళ్లూరు గ్రామానికి చెందిన రైతు పోచయ్య పొలంలో శుక్రవారం అవగాహన కల్పించగా 25మంది రైతులు పాల్గొన్నారు

ఇళ్ల నిర్మాణాలకు భూములిచ్చిన రైతులు

వెల్దుర్తి, జనవరి 5: ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు ప్రతిష్టాత్మకంగా నిర్మించి ఇచ్చే రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలకు మండలంలో రైతులు మల్లారెడ్డి, నర్సమ్మ ఆదర్శంగా నిలిచారు. 20 గుంటల పట్టాభూమిని ప్రభుత్వానికి ఇస్తున్నట్లు లిఖిత పూర్వకంగా తహసీల్దార్ రాజేశ్వర్‌రావుకు శుక్రవారం అందించారు. ఈభూమి విలువ సుమారు రూ.10లక్షలు ఉంటుంది. ఈ కార్యక్రమంలో స్థల దాతలతో పాటు వెల్దుర్తి సర్పంచ్ మోహన్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గ్రామస్థులు వీరారెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మన ఇంటి పంట..!



హైదరాబాద్, జనవరి5 (ఆంధ్రజ్యోతి): కొంటున్న ఆకుకూరల నాణ్యతపై సందేహాలున్నాయా? అప్పటికప్పుడు పండిన.. తాజా కూరగాయలు, ఆకుకూరలనే వాడాలనుకుంటున్నారా? సేంద్రియ పద్ధతుల్లో పండిన కూరగాయలని కళ్ల ముందు ధ్రువీకరణ కావాలనుకుంటున్నారా? జంట నగరాల్లో నివసిస్తున్న ఇలాంటి పర్యావరణ ప్రియుల కోసమే తెలంగాణ ప్రభుత్వం మన ఇల్లు - మన కూరగాయలు పథకాన్ని తీసుకువచ్చింది. ఏటా రాష్ట్రీయ కృషి వికాస్ యోజనా(ఆర్కేవీవై) కార్యక్రమం కింద మన ఇల్లు- మన కూరగాయలు పథకంలో భాగంగా అర్బన్ ఫార్మింగ్ యూనిట్లను ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తోంది. ఈ ఏడాది 1100 యూనిట్లను ఈ పథకంలో భాగంగా లబ్ధిదారులకు సరఫరా చేయడానికి ప్రణాళిక రూపొందించుకుంది. వీరిలో ఇంతవరకు 780 మంది లబ్ధిదారులకు యూనిట్ల పంపిణీ జరిగింది. ఆర్కేవీవై కింద ప్రభుత్వం ఈ పథకాన్ని సగం సబ్సిడీపై అమలు చేస్తోంది. పట్టణంలో నివసిస్తూ 50 నుంచి వంద చదరపు అడుగుల వరకు ఇంటి పైకప్పు/పెరటి స్థలము/బాల్కనీ ఉండి.. నీటి సదుపాయం ఉన్నవారు ఈ పథకానికి అర్హులు. దరఖాస్తు దారుడు తన అడ్రస్ ప్రూఫ్‌తో పాటుగా పాస్ పోర్టు సైజు ఫొటోనూ జత చేర్చి ఉద్యానవనశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పథకం 200 చదరపు అడుగులు మించి మంజూరు చేయరు. ఈ పథకంలో భాగంగా కూరగాయలు పెంచేందుకు కావాల్సిన సిల్పాలిన్ కవర్లు, మట్టి మిశ్రమం, విత్తన సంచి, వేపపిండి, వేపనూనె, పనిముట్లను సగం సబ్సిడీపై ఉద్యానవనశాఖ ఇస్తుంది. ప్రతి ఇంటికీ 2 యూనిట్లను ఇవ్వడంతో పాటుగా సాగుపై ఉచిత శిక్షణా ఇస్తుంది. కిట్- ఏ యూనిట్ ధర రూ. 6 వేలు కాగా.. సబ్సిడీ పోను రూ. 3 వేలకు అందించనుంది. మట్టి మిశ్రమం లేకుండా అయితే సబ్సిడీ పోను రూ. 2 వేలకు కిట్‌ను అందిస్తుంది. కిట్ - బిని మట్టి మిశ్రమంతో అయితే రూ. 1900, మట్టి మిశ్రమం లేకుండా అయితే రూ. 1400కు పంపిణీ చేయనుంది.

ఈ పథకంలో భాగంగా కూరగాయలను గచ్చు/బాల్కనీ/పైకప్పులపై పెంచుకోవచ్చు. 3నుంచి4 అడుగుల వెడల్పు, 9-20 అంచుల లోతు ఉండే బెడ్లను తయారు చేసి పెంచొచ్చును. సూర్యరశ్మి, సాగునీటి లభ్యత చూసుకోవాలి. కాగా.. ఎర్రమట్టి, సేంద్రియ ఎరువులను 2:1 నిష్పత్తిలో ఉపయోగించాలి. సేంద్రియ ఎరువులుగా పూర్తిగా చివికిన పశువుల ఎరువు/వర్మీ కంపోస్టు/కోకాపీట్‌లను లేదా వీటి మిశ్రమాన్ని ఉపయోగించాలి. మన ఇల్లు మన కూరగాయలు కార్యక్రమంలో ఆకు కూరలు(పాలకూర, మెంతికూర, కొత్తిమీర, చుక్కకూర, గోంగూర, బచ్చలి, తోట కూర, పుదీన తదితరాలు), దుంప కూరలు(ముల్లంగి, క్యారట్, ఆలుగడ్డ, ఉల్లి పరక, బీట్ రూట్), పూల కూరలు(కాలి ఫ్లవర్, అరటి, క్యాబేజీ), గింజ కూరలు(బీన్స్, బఠానీలు, తీయని మొక్కజొన్న), కూరగాయలు(బెండ, వంకాయ, టమాటా, గోరుచిక్కుడు, తీగజాతి పందిరి రకాలైన సొరకాయ, కాకర, బీర, పొట్లకాయ), పండ్లు(ఆపిల్ రేగు, సీతాఫలం, బొప్పాయి)... పండడానికి అనువైన కూరగాయలు, పండ్ల రకాలు. పెరుగుతున్న జనాభా, కూరగాయల ఖర్చు, పోషకాహార లోపం, పట్టణాల్లో స్థలాభావంలను దృష్టిలో పెట్టుకుని ఉద్యానవనశాఖ జంట నగరాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

పథకం అమలు తీరు ఇదీ

సంవత్సరం	సబ్సిడీ	యూ.పం.లక్ష్యం	సాధించింది	అయిన వ్యయం (రూ. లక్షల్లో)
2014-15	50శాతం	600	600	64
2015-16	50 శాతం	700	700	46
2016-17	25 శాతం	600	200	6.4
2017-18	50 శాతం	1100	780	7.17
మొత్తం		3000	1896	123.57

● యూ.పం.: యూనిట్ల పంపిణీ



మన ఇల్లు.. మన కూరగాయలు ● జీహెచ్ఎంసీ పరిధిలో అమలు చేస్తున్న ఉద్యానవన శాఖ ● ఈ ఏడాది 1100 యూనిట్లు మంజూరు

కిట్ - ఏ

వస్తువులు	పరిమాణం(సంఖ్య)
సిల్పాలిన్ కవర్స్	నాలుగు కవర్లు(40 ఇంచుల డయా, 12 ఇంచుల లోతు, 250జీఎస్ఎం)
మట్టి మిశ్రమం	52 ఘనపు అడుగుల ఎర్రమట్టి, పశువుల ఎరువు, 2:1 నిష్పత్తిలో 20 పాలీ బ్యాగులు)
విత్తనాలు	12 రకాల కూరగాయల విత్తనాలు
వేపపిండి	25 కిలోలు
వేపనూనె	500 మిల్లీ లీటర్లు
పనిముట్లు	ఒక యూనిట్

(కుర్పీ, సికేచర్, చిన్న స్ప్రేయర్, షవర్, చేతి సంచి)

కిట్ - బి

వస్తువులు	పరిమాణం(సంఖ్య)
గ్రో బ్యాగ్స్	(1X1X1) 12 ఇంచుల డయా, 12 ఇంచుల లోతు, 90 జీఎస్ఎం 22 బ్యాగులు
మట్టి మిశ్రమం	26 ఘనపుటడుగుల మట్టి, పశువుల ఎరువు, 2:1 నిష్పత్తిలో పాలీ బ్యాగులు
వేపపిండి	25 కిలోలు
వేపనూనె	500 మిల్లీ లీటర్లు
పనిముట్లు	ఒక యూనిట్

(కుర్పీ, సికేచర్, చిన్న స్ప్రేయర్, షవర్, చేతి సంచి)

రాష్ట్రం ఏర్పడ్డాక.. 1886 యూనిట్ల పంపిణీ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పథకం కింద ఉద్యానవన శాఖ ఇప్పటివరకు 1886 యూనిట్లను సంబంధిత లబ్ధిదారులకు అందజేసింది. ఇందుకుగాను రూ. 1.23 కోట్ల మేరకు ఖర్చు చేసింది.

వాకింగ్.. 2018

కొత్త సంవత్సరాన్ని సరికొత్త నిర్ణయాలతో ఆరంభిస్తున్నారు నగరవాసులు.. అనుకున్నదాన్ని ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో వాకింగ్ చేసేవారు పెరగడం గమనార్హం. వారిలో కొత్తగా వాకింగ్ మొదలుపెట్టిన వారే కాదు.. గతేడాది మధ్యలో ఆపేసి మళ్లీ ప్రారంభించిన వారూ ఉన్నారు.

- నూతన సంవత్సరంలో పెరిగిన వాకర్లు
- నిర్ణయాల్లో భాగంగా నడక ప్రారంభించిన నగరవాసులు
- కంటిన్యూ చేసే వారెందరు..?



సికింద్రాబాద్, జనవరి5 (ఆంధ్రజ్యోతి): వాకింగ్.. కుల, మత, వర్గ, భాష, వయో భేదం లేకుండా ప్రతి ఒక్కరిలోనూ ఉత్సాహాన్ని పెంపొందించే టానిక్. అందరినీ శారీరకంగా, మానసికంగా పటుత్వంతో ఉంచే క్రియ. దైనందిన జీవితంలో క్రమశిక్షణను నేర్పించే సాధనం. అటు వ్యక్తిగత సమస్యలు, ఇటు సామాజిక సమస్యలతో సతమతమవుతున్న ప్రజానీకానికి మానసిక స్వాంతన చేకూర్చే ఉత్తమ ఆయుధం. ఇంటా, బయటా ఎదురయ్యే ఒత్తిళ్లను దీటుగా ఎదుర్కొంటూ, వాటిని సమర్థవంతంగా అధిగమించే శక్తియుక్తులను వాకింగ్ ప్రసాదిస్తుంది. ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఇస్తుందన్న వాస్తవాన్ని గుర్తించడంతో గడిచిన కొద్ది సంవత్సరాలుగా వాకింగ్‌కు ఎనలేని ప్రాధాన్యత ఏర్పడింది. ఒకప్పుడు భారీ కాయులు మాత్రమే చేసే వాకింగ్...నేటి కాలంలో ప్రతి ఒక్కరూ అనుసరించడం విశేషం. శరీర బరువును బట్టి కాకుండా..... ప్రతి ఒక్కరూ వాకింగ్‌కు అధిక ప్రాధాన్యమిస్తున్నారు.



ఏటా పెరుగుతున్న వాకర్లు

వాకింగ్ ప్రాముఖ్యం నానాటికీ పెరుగుతోంది. నగరం, శివార్లలోని పార్కులు, మైదానాలు, కాలనీలు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో వాకర్లతో కళకళలాడుతున్నాయి. ఎన్నో దశాబ్దాలుగా వాకింగ్‌కు కేరాఫ్‌గా ఉన్న సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో ఏటా వాకర్ల సంఖ్య పెరుగుతుండడం గమనార్హం. జనరల్ బజార్, ఆవులమంద, సోమ సుందరం వీధి, కళాసిగూడ, కుమ్మరిగూడ, రాణిగంజ్, రాంగోపాల్‌పేట్, టకారబస్తీ, ఆదయ్యనగర్, రెజిమెంటల్‌బజార్, మారేడుపల్లి, పికెట్, కార్ఖాన, మడ్‌ఫోర్టు, సిక్‌విలేజీ, అన్నానగర్, రసూల్‌పురా, బాలంరాయి తదితర ప్రాంతాలకు చెందిన వాకర్లతో నిత్యం పరేడ్‌గ్రౌండ్ కళకళలాడుతూ ఉంటుంది. రోజూ తెల్లవారుజాము 5 గంటల నుంచి 7.30 గంటల వరకు.... రెండు వేల మందికిపైగా ఇక్కడ వాకింగ్ చేస్తుంటారు. విద్యార్థులు, ఉద్యోగులు అందరి కంటే ముందుగా వాకింగ్ చేసి వెళ్లిపోతుంటారు. వ్యాపారులు, వయో వృద్ధులు కాస్త ఆలస్యంగా వస్తుంటారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలికే క్రమంలో కొందరు తమ దైనందిన కార్యకలాపాల్లో వాకింగ్‌ను కొత్తగా చేర్చారు. నూతన సంవత్సరంలో పరేడ్ గ్రౌండ్‌కు వచ్చిన వారిలో సుమారు 110 మందికి పైగా కొత్త వాకర్లు ఉండడం గమనార్హం.

రోజూ వాకింగ్ చేస్తే..

- శారీరక దృఢత్వం, మానసిక వికాసం సాధ్యమవుతుంది.
- ఒంటి నొప్పులు దూరమవుతాయి.
- మానసిక ప్రశాంతత చేకూరుతుంది.
- రోజంతా, విధి నిర్వహణలో చురుగ్గా ఉండొచ్చు.
- బద్ధకం దూరమవుతుంది.
- తెల్లవారుజామునే నిద్ర లేచి, వాకింగ్‌కు వెళ్లడం ద్వారా క్రమశిక్షణ అలవడుతుంది.

ఫిట్ గురు..



మూడు రోజులుగా...



కొత్త సంవత్సరంలో వాకింగ్ ప్రారంభించాను. నాతో పాటు మిత్రుడు రాజా కూడా వస్తున్నాడు. గతేడాది కూడా వాకింగ్ చేసి కొన్ని కారణాల వల్ల ఆపేశాను. ఈ ఏడాది నుంచి అలా కాకుండా కంటిన్యూ చెయ్యమన్న లక్ష్యంతో ఉన్నా. నాతో పాటు మరొకరు తోడు ఉన్నారు కాబట్టి రోజూ వాకింగ్‌కు వస్తాను.

- పడాల మధు

వాకింగ్ చేయకుంటే ఏదో వెలితి



నేను జనరల్ బజార్‌లో నివసిస్తున్నాను. 15 ఏళ్లుగా వాకింగ్ చేస్తున్నాను. రోజూ పరేడ్ గ్రౌండ్‌కు వచ్చి వాకింగ్ చేస్తాను. ఓపెన్ మైదానం కావడం, చెట్లు ఉండడంతో స్వచ్ఛమైన గాలి పీలుస్తున్న అనుభూతి కలుగుతుంది. ఒక్కోసారి నీటి సరఫరాలో జాప్యం పుణ్యాన వాకింగ్ మిస్సవుతుంటాను.

- నిర్మల (జనరల్ బజార్, సికింద్రాబాద్)

ఇరవై ఏళ్లుగా...



ఇరవై ఏళ్లుగా వాకింగ్ చేస్తున్నాను. అందుకే ఆరోగ్యంగా ఉంటున్నాను. ఇప్పటి వరకూ దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరలేదు. అప్పుడప్పుడు జలుబు, దగ్గు లాంటివి తప్ప. అందుకే ప్రతి రోజూ తప్పకుండా వాకింగ్ చేయడానికి ఇష్ట పడతాను. కుండపోత వర్షం పడితే మాత్రం డుమ్మా కొడతాను.

- లీల (ఆవులమంద, సికింద్రాబాద్)



గేమింగ్

ఉద్యోగ, పారిశ్రామిక అవకాశాలకు దారి

గేమింగ్ అనగానే అది చిన్నపిల్లలకు సంబంధించిన విషయమనో... లేక కాలక్షేపానికి ఆడుకునే ఆటనో అనుకుంటాం. వాస్తవానికి గేమింగ్ ఒక మల్టీ మిలియన్ డాలర్ల విపణి. ఇప్పటికే అమెరికా తదితర పాశ్చాత్య దేశాల్లో ప్రజల నిత్య జీవితంలో భాగమైన గేమింగ్ ఇప్పుడిప్పుడే దేశంలోనూ విస్తరిస్తోంది. నగరంలోనూ ఖ్యాతి పొందుతోంది.



ఇటీవల నగరంలో నేషనల్ గేమ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్‌ను నాస్కాం ఆధ్వర్యంలో నిర్వహించగా దేశవిదేశాలకు చెందిన గేమింగ్ డెవలప్‌మెంట్ కంపెనీలు, గేమింగ్ పరిశ్రమకు చెందిన ఇతర సంస్థలు అందులో పాల్గొన్నాయి. ఈ గేమింగ్‌కు సంబంధించిన విశేషాలను, ఆ మాయా ప్రపంచంలోని సంక్లిష్టతలను కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వ్యక్తుల ద్వారా తెలిపే ప్రయత్నమే ఈ కథనం..

అల్లాపూర్, జనవరి 5, (ఆంధ్రజ్యోతి)

సిమ్యులేటర్ ఆధారిత ట్రైనింగ్

సిమ్యులేటర్ అనేది కూడా గేమింగ్‌లోని అంశమే. ఒక ఫ్లైట్ సిమ్యులేటర్‌లో అచ్చంగా విమానంలో ఉండే కంట్రోల్స్‌ని అనుసంధానించి పైలట్ తను ప్రాక్టీస్ చేయవచ్చు. గత కొంత కాలంగా మోటార్ డ్రైవింగ్ స్కూళ్ళవారు కూడా ఈ సిమ్యులేటర్లు ఉపయోగించి కొత్తగా డ్రైవింగ్ నేర్చుకోవాలనుకునేవారికి వాటి మీద తర్ఫీదిస్తున్నారు. ఇలా చేయటం వలన రెండు ఉపయోగాలు. సిమ్యులేటరే కాబట్టి రోడ్డు ప్రమాదావకాశం లేదు. రెండవది ఇది పూర్తిగా రియాలిటీకి దగ్గరగా ఉంటుంది కాబట్టి సిమ్యులేటర్ మీద సాధన చేసినా వాస్తవంలో ప్రాక్టీసు చేసినట్టు పరిగణించొచ్చు.

ఉపయోగాలు అపారం

వర్చువల్ రియాలిటీ ఒక అద్భుత ప్రపంచం

మీరు కూర్చున్న కుర్చీలోనుంచి దిగకుండా, మీ గదిలోనుంచి బయటికి రాకుండానే సముద్రతీరాలు దాటేయొచ్చు. హిమాలయాలు అధిరోహించొచ్చు. అచ్చం అలాంటి అనుభూతినే వీఆర్ (వర్చువల్ రియాలిటీ)తో పొందొచ్చు. నిజానికి వీఆర్ చాలా సరళమైన, సామాన్యమైన ప్రక్రియ. కళ్లకు అద్దాలు, చెవులలో ఇయర్‌ఫోన్లు పెట్టుకుంటే సరి. ఇక మీరు మయ సభలోకి ప్రవేశించినట్టే. వీఆర్ కిట్‌లో మీరు ఏ సాఫ్ట్‌వేర్ లోడ్ చేస్తే దానికి అనుగుణంగా వాతావరణం సృష్టింపబడుతుంది. మీరు కిట్ ధరించినంత సేపు కృత్రిమ ప్రపంచంలో విహరించొచ్చు.

ఐటీ కంపెనీలకు తెలంగాణ ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలనందిస్తోందని, వాటిల్లో భాగంగా ఇప్పుడు కాన్ఫరెన్స్‌లలో పాల్గొన్న కంపెనీలకు 50 శాతం రాయితీ ఇస్తుందని అధికారి ఒకరు తెలిపారు.

కొలాబరేటివ్ గేమ్, దీనిని ఇద్దరు ఆడతారు, అయితే గెలిస్తే ఇద్దరూ గెలుస్తారు లేదా ఇద్దరూ ఓడిపోతారు. ఘటంలా కనిపించే ఒక చాంబర్‌లో తల దూర్చి నిలబడతారొకరు, తమ పార్టనర్ ఇచ్చే ఆదేశాలు విని వారు లక్ష్యం చేరుకోవాలి. లోపలున్నవారికి తమ సహచరుల ఆదేశాలు తప్ప మరేం వినిపించదు. జైరోస్కోప్ ఆధారంగా సాగే ఈ గేమ్ అంత ఈజీ కాదంటున్నారు యూనివర్సిటీ ఆఫ్ జనీవాలో గేమింగ్‌లో ఒక విభాగానికి చెందిన హెడ్ మార్గాక్స్ ఛార్వోలిన్.



యూకేలో 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసువారు గేమింగ్ చేస్తారు. గేమింగ్‌ను వివిధ రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తారు. భారత్‌లో గేమింగ్ నైపుణ్యం కలవారు ఎక్కువ ఉన్నారు, వారికి సరైన ప్రోత్సాహక వాతావరణం కల్పిస్తే గేమింగ్ రంగంలో బాగా రాణించగలరు. నాకు 30 ఏళ్లుగా గేమ్‌లపై అవగాహన ఉంది. దాదాపు అన్ని రకాల గేమ్‌ల విశిష్టతలు, వాటిల్లోని లోటుపాట్లు తెలుసు. అమెరికన్ గేమ్ విట్నెస్ అత్యంత సంక్లిష్టమైంది, దానికి ఎంతో ఐక్యూ అవసరం.

- షాన్ క్లీవర్, గేమర్, టెక్నికల్ రైటర్, యునైటెడ్ కింగ్‌డం

చూసేందుకు హెడ్‌గేర్‌లా కనిపించే ఈ పరికరం లోపలి భాగంలో కొన్ని సెన్సార్లుంటాయి, వాటి ఆధారంగా దాదాపుగా అది మన మెదడు లోపలి ఆలోచనలను పసికట్టకలదు. ఇది మిగతా గేమింగ్ పరికరాలకు భిన్నం. దీన్ని నిర్మించింది చెన్నైకు చెందిన సంస్థ క్యూన్యూరో ఇండియా. డా. ధీరజ్, న్యూరో సర్జన్ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న టీం మాటలలో.. ఈ ఆవిష్కరణకు కేవలం సాంకేతిక పరిజ్ఞానమే కాకుండా వైద్యరంగ పరిజ్ఞానం కూడా సమ్మిళితమైంది. మిగతా వీఆర్, ఏఆర్ పరికరాల్లా చేతులు లేదా కాళ్లను ఉపయోగించకుండా కేవలం మెదడులోని సంకేతాలతో కమాండ్స్‌ని గ్రహించ గలిగే విశిష్టత దీని సొంతం.

- భార్గవ, స్పెషలిస్ట్, క్యూన్యూరో ఇండియా, చెన్నై





ఆగ్మెంటెడ్ రియాలిటీలో రాణిస్తున్న హైదరాబాద్‌కు చెందిన కంపెనీ బిగ్‌కోడ్ టీం

కంటికి కనిపించే దానిని కెమెరాలో చిత్రించి దానిని ఆప్‌లో వాడుకుని కార్టూన్ లేదా ఇతరత్రా వీడియోలు తయారుచేయటానికి ఆగ్మెంటెడ్ రియాలిటీ ఉపయోగపడుతుంది. ఏఆర్ టెక్నాలజీ వాడి హైదరాబాద్‌కే చెందిన కంపెనీ బిగ్ కోడ్ నిర్మించిన ఆప్ ఆపిల్ షూటర్ విద్ ఆన్‌లైన్ ఫ్రెండ్స్ బాగా పాపులర్ అయ్యింది. గూగుల్‌ప్లేలో ఇప్పటికే 50 లక్షల మంది దీనిని డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఇంత విలక్షణత ఉన్న ఈ సాఫ్ట్‌వేర్ మొబైల్‌లో కూడా పనిచేస్తుందని కంపెనీ ప్రతినిధి రాజశేఖర్ తెలిపారు.



ప్రపంచ గేమింగ్ విపణిలో భారత్‌కు మెండుగా అవకాశాలున్నాయి. నగరంలో జరిగిన కాన్ఫరెన్స్ ద్వారా స్టార్టప్‌లు, చిన్న కంపెనీలకు మేము ప్లాట్‌ఫాం అందించదలిచాం. గేమ్ డెవలప్‌మెంట్ సహజ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కన్నా క్లిష్టమైనది, అయినా, భారత్‌లో గేమ్ డెవలపర్లకు ఆ క్లిష్టతకు తగ్గ నైపుణ్యం ఉన్నందునే పాశ్చాత్య దేశాలు గేమ్ డెవలపర్స్ కోసం భారత్ వైపు చూస్తున్నాయి.

- డారిల్ జూజార్టె, లీడ్, ఎన్‌జీఎఫ్, నాస్కాం

ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?



నూతిపల్లి బాలరాజ్
స్కూల్ అసిస్టెంట్

భూమి - ఆవరణాలు

1. 1492లో భారతదేశానికి చేరాలని బయలు దేరిన కొలంబస్‌ది ఏ దేశం?
ఎ) స్పెయిన్ బి) పోర్చుగల్
సి) ఇంగ్లండ్ డి) ఇటలీ

2. ఐరోపా నుంచి పశ్చిమ దిశగా బయలుదేరిన కొలంబస్ ఏ దీవులకు చేరుకున్నాడు?
ఎ) ఇండోనేషియా బి) ఫిలిప్పీన్స్
సి) కరేబియన్ డి) జపాన్

3. భూమి ఎటువైపు భ్రమణం చేస్తుంది?
ఎ) పడమర నుంచి తూర్పునకు
బి) తూర్పు నుంచి పడమరకు
సి) ఉత్తరం నుంచి పశ్చిమానికి
డి) దక్షిణం నుంచి ఉత్తరానికి

4. ఉత్తర, దక్షిణ ధృవాల ద్వారా భూమి మధ్యగా గీసిన ఊహా రేఖను ఏమంటారు?
ఎ) కక్ష్య బి) అక్షం
సి) భూ నాభి డి) భూమధ్య రేఖ

5. 180^0 తూర్పు, పశ్చిమ రేఖాంశానికి మరోపేరు?
ఎ) గ్రీనిచ్ రేఖాంశం బి) 0^0 రేఖాంశం
సి) అంతర్జాతీయ దినరేఖ డి) భూమధ్య రేఖ

6. వీటిలో భూమిని సమాన అర్ధగోళాలు చేసేది?
ఎ) గ్రీనిచ్ రేఖ బి) భూమధ్య రేఖ
సి) అంతర్జాతీయ దిన రేఖ డి) 0^0 రేఖాంశం

7. 'లాటిట్యూడ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) లాటిన్ బి) గ్రీక్
సి) రోమన్ డి) అరబిక్

8. లాటిట్యూడ్ అంటే అర్థం?
ఎ) పొడవు బి) నిలువు
సి) దూరం డి) వెడల్పు

9. Hemisphereలో Hemi అంటే అర్థం?
ఎ) అక్షాంశం బి) రేఖాంశం
సి) సగభాగం డి) పావు భాగం

10. అక్షాంశాల్లో పొడవు అనే పదానికి సమాన అర్థం ఇచ్చే పదం?
ఎ) లాటిట్యూడ్ బి) లాటిట్యూడో
సి) లాంగిట్యూడ్ డి) మెరిడియన్

11. వీటిలో రేఖాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి పూర్తి వృత్తాలు కావు
బి) ప్రతి రేఖాంశం ప్రతి అక్షాంశాన్ని ఛేదిస్తుంది
సి) మొత్తం రేఖాంశాలు 180
డి) లండన్‌లోని గ్రీన్‌విచ్ రేఖాంశాన్ని 0^0 రేఖాంశం అంటారు

12. వీటిలో అక్షాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి సమాంతర వృత్తాలు
బి) ధృవాల వైపునకు వెళ్తున్న కొద్దీ చిన్నవిగా అవుతాయి
సి) వీటి సంఖ్య 180
డి) భూమధ్య రేఖకు ఉత్తర ధృవానికి మధ్య భాగాన్ని దక్షిణార్థగోళం అంటారు

13. యాంటి మెరిడియన్ అంటే?
ఎ) 180^0 రేఖాంశం బి) 90^0 అక్షాంశం
సి) 60^0 అక్షాంశం డి) 0^0 రేఖాంశం

14. భూమి ఒక డిగ్రీ మేర కదలడానికి ఎంత సమయం పడుతుంది?
ఎ) 15 ని. బి) 30ని. సి) 1ని. డి) 4ని

15. మధ్యాహ్న రేఖలు అని వేటిని అంటారు?
ఎ) అక్షాంశాలు బి) రేఖాంశాలు
సి) ఆయన రేఖలు డి) ధృవాలు

16. గ్రీనిచ్ కంటే భారత కాలమానం?
ఎ) 5.30 గం. ముందు బి) 5.30 గంట వెనక
సి) 3.30గం. ముందు డి) 3.30 గంట వెనక

17. సముద్ర ప్రవాహాలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ప్రవహించడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటులు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) పైవేవీ కావు

18. సముద్ర ఉపరితల నీటి మట్టం హెచ్చు, తగ్గులను ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు

19. సముద్రంలో నీటి మట్టం ప్రతి రోజూ పెరగడాన్ని, తగ్గడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు

20. 'లితో' అంటే గ్రీక్ భాషలో అర్థం?
ఎ) బంతి బి) రాయి సి) నీరు డి) ఆవిరి

21. 'అట్మాస్ఫియర్'లో అట్మాస్ అనే గ్రీక్ పదానికి అర్థం?
ఎ) ప్రాణ వాయువు బి) నత్రజని
సి) జీవం డి) నీటి ఆవిరి


22. మధ్యధరా సముద్ర దీప స్తంభం అని ఏ అగ్ని పర్వతాన్ని అంటారు?
ఎ) మౌంట్ పీలే బి) ఫుజియమా
సి) స్ట్రాంబోలి డి) ఏదీ కాదు

23. 'కిలిమంజారో' అగ్ని పర్వతం ఏ దేశంలో ఉంది?
ఎ) జపాన్ బి) ఇటలీ
సి) ఈక్వెడార్ డి) టాంజానియా

24. వీటిలో భారతదేశంలోని అగ్ని పర్వతం?
ఎ) నార్కొండం బి) మౌంట్ వెసువియస్
సి) మాయన్ డి) కోటోపాక్సి

టిఆర్‌టి - 2017

సోషల్ స్టడీస్ కంటెంట్



25. సజీవంగా ఉన్న 3/4వ వంతు అగ్ని పర్వతాలు ఏ మహా సముద్ర అంచున ఉన్నాయి?
ఎ) హిందూ బి) అట్లాంటిక్
సి) ఆర్కిటిక్ డి) పసిఫిక్

26. ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల శిలలు బలహీనమై, పగిలిపోయే ప్రక్రియను ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలాశైథిల్యం డి) నిక్షేపణ

27. గాలి, నీటి శక్తుల కారణంగా భూమి ఉపరితలంపై పొరలు కొట్టుకుపోవడాన్ని ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలా శైథిల్యం డి) నిక్షేపణ

28. కొలొరాడో నది ప్రత్యేకత?
ఎ) యూరప్‌లో అతి పెద్దనది
బి) అతిపెద్ద జలపాతాన్ని కలిగి ఉంది
సి) అతి పెద్ద అగాధ ధరిని కలిగి ఉంది
డి) ఏడారి ప్రాంతంలో ప్రవహించేది

29. గోదావరి నదిపై బైసన్ గార్జ్ ఎక్కడుంది?
ఎ) రాజమండ్రి బి) పాపికొండలు
సి) బాసర డి) కందకుర్తి

30. నదులు V ఆకారం లోయను ఎక్కడ ఏర్పాటు చేస్తాయి?
ఎ) పర్వత ప్రాంతాల్లో బి) మైదాన ప్రాంతాల్లో
సి) సముద్ర తీరాల్లో డి) పైవేవీ కావు

31. ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?
ఎ) నయాగరా బి) ఎంజెల్
సి) టుగెలా డి) జోగ్

32. ఎంజెల్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) చురుణ్ బి) అమెజాన్
సి) ఓల్గా డి) నైలు

33. భారతదేశంలో ఎత్తయిన జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) మహానది బి) దామోదర్
సి) శబర్మతి డి) శరావతి

34. వీటిలో ప్రపంచంలో అతిపెద్ద డెల్టాను కలిగి ఉన్న నది?
ఎ) గంగా బి) సింధూ
సి) గోదావరి డి) కృష్ణా

35. U ఆకారపు లోయలను ఏర్పాటు చేసేవి?
ఎ) నదులు బి) సముద్రాలు
సి) గాలులు డి) హిమానీ నదాలు

36. ట్రోపో ఆవరణం సగటు ఎత్తు ఎన్ని కి.మీ.?
ఎ) 8 బి) 10 సి) 13) డి) 18

37. ట్రోపో ఆవరణం ఎత్తు ఎక్కువగా ఎక్కడ ఉంటుంది?
ఎ) భూమధ్య రేఖ బి) ధృవాలు
సి) ఆయన రేఖలు డి) పైవన్నీ

38. నీటి బిందువులు, బాష్పీభవనం, అవపాతం ఏ పొరలో కనిపిస్తాయి?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో

39. అన్నిటి కంటే పైన ఉండే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ఎక్సో

40. ఓజోన్ పొర ఏ ఆవరణంలో ఉంటుంది?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో

41. అయానో ఆవరణం అని దేనికి పేరు?
ఎ) మిసో బి) థర్మో సి) ఎక్సో డి) స్ట్రాటో

42. వీటిలో ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ట్రోపో

43. 'సాధారణ క్షీణతక్రమం' అంటే?
ఎ) పైకి వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గడం
బి) వాతావరణ పీడనం క్రమంగా క్షీణించడం
సి) గాలిలో నీటి ఆవిరి శాతం తగ్గడం
డి) ఉష్ణోగ్రలు వేగంగా తగ్గడం

44. వీటిలో సమశీతోష్ణ మండలాల్లో వీచే పవనాలు?
ఎ) వ్యాపార పవనలు బి) పశ్చిమ పవనాలు
సి) ధృవ పవనాలు డి) ఆగ్నేయ పవనాలు

45. 'మౌసమ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) హిందీ బి) గ్రీక్ సి) అరబిక్ డి) దోమన్

46. 'చినూడ్' అనే పదానికి అర్థం?
ఎ) భారీ వర్షం బి) మంచును తినేది
సి) మంచు తుపాను డి) వడగాలులు

47. ఆల్ప్స్ పర్వతాల మీదుగా వీచే ఉష్ణ పవనం?
ఎ) చినూక్ బి) ఫోన్ సి) లూ డి) ప్యూనా

48. భారతదేశంలో మే-జూన్ నెలల్లో వీచే పవనాలు?
ఎ) పాంపెరొ బి) ప్యూనా సి) చినూక్ డి) లూ

49. బాగా ఎత్తులో ఉన్న మేఘాలను ఏమని పిలుస్తారు?
ఎ) సిర్రస్ బి) క్యుములస్
సి) నింబస్ డి) స్ట్రాటస్

50. ఒరోజెనిక్ వర్షపాతం అని దేనిని అంటారు?
ఎ) సంవాహన వర్షపాతం బి) పర్వతీయ వర్షపాతం
సి) చక్రవాత వర్షపాతం డి) పైవేవీ కావు

51. సైక్లోన్ అనే ఇంగ్లీష్ పదానికి మూలమైన గ్రీక్ పదం 'కైక్లోస్' అంటే అర్థం?
ఎ) తుఫాను
బి) చక్రీయ వర్షపాతం
సి) తిరుగుతున్న
డి) భారీ వర్షం

52. వాతావరణంలో అదృశ్యంగా ఉన్న నీటి ఆవిరిని ఏమంటారు?
ఎ) ద్రవీభవనం
బి) బాష్పీభవనం
సి) ఆర్ద్రత
డి) అవపాతం

53. అవపాతం ఏ రూపంలో ఉంటుంది?
ఎ) వర్షం బి) మంచు
సి) తుషారం, వడగండ్లు డి) పైవన్నీ

54. గాలి వేగాన్ని కొలిచే పరికరం?
ఎ) హైగ్రో మీటర్ బి) అనిమో మీటర్
సి) స్పీడో మీటర్ డి) భారమితి

55. ఆక్స్‌భౌ సరస్సులు వేటి ద్వారా ఏర్పడతాయి?
ఎ) గాలి ప్రవాహాలు బి) క్రమక్షయం
సి) నదీ ప్రవాహాలు డి) సముద్ర ప్రవాహాలు

56. జెట్ విమానాలు ఎగరడానికి అనుకూలమైన పొర?
ఎ) ట్రోపో ఆవరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) మిసో ఆవరణం డి) థర్మో ఆవరణం

57. పశువులకిచ్చే ఔషధాల్లో డైక్లోఫినాక్‌ను వాడటం వల్ల అంతరించే స్థితికి చేరిన జాతి?
ఎ) పిచుకలు బి) రాబందులు
సి) చిరుతలు డి) పైవన్నీ

58. క్యోటో ప్రోటోకాల్ తీర్మానం చేసిన సంవత్సరం?
ఎ) 1995 బి) 1997 సి) 2000 డి) 2002

59. క్యోటో ప్రోటోకాల్ ప్రకారం హరిత గృహ వాయువును ఎంత శాతం కంటే తక్కువ చేయాలని తీర్మానించారు?
ఎ) 2 బి) 3.7 సి) 5.2 డి) 6.4

60. ఏ గడ్డి భూములను యురేషియాలో 'స్టెప్పీలు' అంటారు?
ఎ) ఉష్ణమండల బి) సమశీతోష్ణ మండల
సి) టండ్రా డి) పైవేవీ కావు

Answers

1) డి	13) ఎ	25)డి	37) ఎ	49) ఎ
2) సి	14) డి	26)సి	38) ఎ	50) బి
3) ఎ	15) బి	27)ఎ	39) డి	51) సి
4) బి	16) ఎ	28)సి	40) బి	52) సి
5) సి	17) బి	29)బి	41) బి	53) డి
6) బి	18) సి	30)ఎ	42) డి	54) బి
7) ఎ	19) ఎ	31) బి	43) ఎ	55) సి
8) డి	20) బి	32) ఎ	44) బి	56) బి
9) సి	21) డి	33) డి	45) సి	57) బి
10)సి	22) సి	34) ఎ	46) బి	58) బి
11) సి	23) డి	35) డి	47) బి	59) సి
12) డి	24) ఎ	36) సి	48) డి	60) బి

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ **చివరి తేదీ:** 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075 **వెబ్‌సైట్:** www.ccrtindia.gov.in

ఫెలోషిప్స్

ఎన్ఐటి రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జూనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

జూనియర్ రీసెర్చ్ ఫెలో: 01

అర్హత: ఎంటెక్/ఎంఇ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్)

ఫెలోషిప్: మొదటి రెండు సంవత్సరాలు రూ.25,000. చివరి సంవత్సరం రూ.28,000.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 10

చిరునామా:
Asst. Registrar, SRICCE,
National Institute of Technology,
Rourkela–769 008

వెబ్‌సైట్:
http://nitrkl.ac.in/OldWebsite/Jobs_Tenders/5ProjectFellowships/Default.aspx

SSC CGL TIER-II *MODEL PAPER*

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (1-20): The first and the last parts of the sentence are numbered 1 & 6. The rest of the sentence is split into four parts and named R Q, R, and S. These four parts are not given in their proper order. Read the sentence and find out which of the four combinations is correct. Then find the correct answer and indicate it in the Answer Sheet.

1. Today, the earth has many satellites besides the moon.
P. But the pull of the earth keeps them from doing so.
Q. The artificial satellites do not fall because they are going too fast to do so.
R. They are the artificial satellites made by man and very much smaller than the moon.
S. As they speed along, they tend to go straight off into space.
6. As a result, they travel in an orbit round the earth,
(A) QPSR (B) PRQS (C) SPQR (D) RQSP

2. 1. Love is one of the earliest of human passions.
P. It is also one of the sweetest.
Q. Love should be directed towards a worthy object.
R. But, like all strong passions it may, if not well regulated and controlled, lead us into misery.
S. Or it will prove in the end a source of bitterness.
6. Love, moreover, looks forward to reciprocation,
(A) RQPS (B) PRQS (C) PQSR (D) QRPS

